నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 23 నవంబర్ 2024 | www.navatelangana.com

మంత్రి కొండా సురేఖని కలిసిన జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ పార్టీ బొల్లారం మున్సిపాల్టీ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొల్లారంలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి స్పందిస్తూ.. తక్షణమే మున్సిపల్ అధికారులకి సూచించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా బొల్లారం మున్సిపల్‌లో జరిగే సమగ్ర ఇంటి సర్వే గురించి మంత్రి అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంబరాలమీద ఉన్న సోయి.. హామీలు నెరవేర్చడంలో లేదు



నవతెలంగాణ-గుమ్మడిదల

కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబురాల మీద ఉన్న సోయి ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో చూపించడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజీఆర్ ట్రస్ట్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావస్తున్నా.. పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, మహాలక్ష్మి కల్యాణ లక్ష్మి తులం బంగారం, ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఆయనప్పటికీ విజయోత్సవ సంబు రాలను నిర్వహించుకోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆ తర్వాత విజయోత్సవ సంబరాలను నిర్వహించుకోవాలన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

-పీసీసీ అధ్యక్షునికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ వినతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాలుగు మండలాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. పిసిసి అధ్యక్షులు స్పందిస్తూ పార్టీ తరఫున రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లేఖ రాస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు.

సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన వంశీధర్ రావు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు శుక్రవారం గ్రామానికి వచ్చి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మరణ వివరాలను బి.నరోత్తం రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు దుబ్బుడు రాజిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-వర్గల్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని అనంతగిరిపల్లి చౌరస్తా వద్ద జరిగింది. పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల మండలం మాంబాపూర్ గ్రామానికి చెందిన మల్లేష్ (41) 21వ తేదీన వేలూరు గ్రామానికి వచ్చారు. తన పని ముగించుకొని తిరిగి వెళుతుండగా అనంతగిరిపల్లి చౌరస్తా వద్ద ఎదురుగా భారీ కంటైనర్‌తో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి అజాగ్రత్తతో నడిపి మల్లేష్ ద్విచక్ర వాహనానికి ఢీ కొట్టాడు. మల్లేష్‌కు తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగింది. స్థానికులు వైద్య సేవల కోసం తూప్రాన్‌కి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవల కోసం అక్కడి నుంచి గాంధీ ఆసుపత్రికి తరలించారు. మల్లేష్ ఆరోగ్యం మరింత క్షీణించడంతో శుక్రవారం మరణించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

మిత్రుని కుటుంబానికి రూ.20,500 ఆర్థిక సాయం



నవతెలంగాణ-తొగుట

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించామని తోటి మిత్రులు తెలిపారు. గురువారం మండలంలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన మిత్రుడు బోయిని కిషన్ కొద్ది నెలల క్రితం విద్యుత్ షాక్ గురై ఇటీవల మృతి చెందాడు.2009-10 ఏడాదిలో తొగుట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన మిత్రులు విషయం తెలుసుకొని కిషన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అందరూ కలిసి రూ. 20,500 ఆర్థిక సాయాన్ని అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషన్ మృతి చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించి పేరు తేవాలి



నవతెలంగాణ-కొండపాక

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి కుకునూరు పల్లి మండలానికి పేరు తీసుకు రావాలని కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయిలో పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. వీరు రాష్ట్రస్థాయిలో ఈనెల 23 నుంచి 25 వరకు హైదరాబాదులో జరిగే పోటీల్లో పాల్గొంటారు. అందుకుగాను శుక్రవారం పాఠశాలలో అభినందించి వారికి ఆర్థిక సాయంగా రూ.3వేలు అందించి ఔదార్యం చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయి పోటీల వరకు వెళ్లి మన ప్రాంత సత్తా చాటాలని ప్రోత్సహించారు. ఎంఈఓ బచ్చలి సత్తయ్య వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ విద్యార్థులు ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మద్దూరు మండల కమిటీ ఎన్నిక




నవతెలంగాణ-మద్దూరు

టీఎస్‌యూటీఎఫ్ మద్దూరు మండల కమిటీని ఎన్నుకున్నట్లు సిద్దిపేట జిల్లా టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, ఎన్నికల అధికారి జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ మద్దూరు మండల నూతన కమిటీ అధ్యక్షులు రంగు రాజమల్లు, ఉపాధ్యక్షులు ఎ.లక్ష్మీ నర్సయ్య, బి.అనురాధ, ప్రధాన కార్యదర్శి కాటం శ్రీనివాస్, కోశాధికారి ఎస్.చంద్రయ్య, కార్యదర్శులు పి.హన్మారెడ్డి, ఎస్.రాజేశం, టి.నర్సింహులు, జి.అంజనేయులు, కవిత కేజీబీవీలతో మండల కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపి సంఘం బలోపేతానికి పాటుపడటంతో పాటు రాబోయే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి విజయంకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.సత్యనారాయణ, టి.నర్సింహులు, పాక చంద్రమౌళి, ఉమారాణి, రజిత, పుట్ట మల్లికార్జున్ పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు పట్ల హర్షం

నవతెలంగాణ-సిద్దిపేట



రిటైరైన ప్రభుత్వ ఉద్యోగుల కమ్యుటెడ్ వాల్యూ ఆఫ్ పెన్షన్ (సీవీపీ) ని 135 నెలలు పూర్తి అయిన ప్రభుత్వ పెన్షనర్లకు వారి పెన్షన్ నుంచి సీవీపీని మినహాయించ వద్దని తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినందున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కోర్టుకు వెళ్ళినవారికి,మిగతా పెన్షనర్ల పెన్షన్ నుంచి మినహాయింపు చేయవద్దని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సిద్ధిపేట జిల్లా శాఖ పక్షాన జిల్లా ట్రెజరీ అధికారికి కోర్టు ఆర్డర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, యస్ .బాలయ్య, ఎ.భూంరెడ్డి, వి.ఎల్లారెడ్డి, జైన సత్యం తదితరులు పాల్గొన్నారు.

సింగూరు జలాలు సాగు, తాగుకు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని

ఎల్లారంలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-సదాశివపేట

సింగూరు జలాలను జిల్లా ప్రజలకు సాగు, తాగుకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు డిమా ండ్ చేశారు. జనవరిలో సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని ఎల్లారంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల దగ్గరి నుంచి విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిం గూరు జలాలు జిల్లా ప్రజల హక్కు అని.. ఇక్కడి ప్రజలకు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు నీటిని తరలించడం దుర్మా ర్గమన్నారు. సదాశివపేట మండలానికి పక్కనున్న సింగూరు ప్రాజెక్టు నీళ్లను ఈ ప్రాంత వాసులకు సాగు, తాగుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటకు గిట్టుబాటు ధర రాక రైతు లు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నెలకొల్పుతున్న పరిశ్రమల్లో స్థానిక యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. ఇలాంటి అనేక సమస్యలతోపాటు.. రైతు, కార్మిక, కూలీల సమస్యల పైన సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతున్నదన్నారు. అలా ంటి పార్టీకి సంబంధించి.. రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తు న్నామ న్నారు. ఈ మహాసభల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్ర పదం చేయాలని.. అలాగే మహాసభల జయప్రదానికి ప్రజ లందరూ విరివిరిగా విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం.అడివయ్య, సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నాయకులు పి.అశోక్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, మల్లే శం, ఎండి ఖయ్యూం, భూషణం, అనిల్, ఏసోబు, బసవ రాజ్ బాలయ్య , మోహన్, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభల సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

వైద్యం అందించే బాధ్యత ప్రభుత్వానిదే : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సంగారెడ్డిలో జనవరి 25నుంచి 28 వరకు జరగనున్న సీపీఐ(ఎం)రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా బొల్లారంలో మమత హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య, కార్మిక సంఘాల నాయకులు వర ప్రసాద్ రెడ్డి, జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్‌లు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కే.రాజయ్య మా ట్లాడుతూ.. ప్రజలకు వైద్యాన్ని అందించే బాధ్యత పాలకులు తీసుకోవాలన్నారు. అలాగే విస్తృతంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాల నాయకులు వర ప్రసాద్ రెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ మెచ్చు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరికీ ఉచితంగా మెరుగైన వైద్యం అందినప్పుడే దేశం ముందుకు పోతుం దన్నారు. అనేక మంది ప్రజలు నేటికీ వైద్యం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైద్య ఖర్చులు భరిం చలేక ఆస్తులన్నీ అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలందరికీ వైద్యాన్ని అందించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వైద్య శిబి రానికి నిర్వహించడానికి ముందుకు వచ్చిన మమత హాస్పి టల్ వారికి అభినందనలు తెలిపారు. ప్రతీ దానిని వ్యాపార దృక్పథంతో చూడొద్దన్నారు. అలాగే జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మమత హాస్పిటల్ డాక్టర్ మాట్లాడుతూ.. సామాజిక దృక్పథంతో ఈ సేవా కార్యక్రమం చేస్తున్నామని.. వేల మందికి ఉచితంగా సేవలు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మమత హాస్పిటల్ డాక్టర్ ఆదర్శ్, డాక్టర్ అజయ్ మరియు వారి సిబ్బంది, నాయకులు సురేందర్ రెడ్డి, ముత్యాలు, సుజాత ,జర్నలిస్టు యూనియన్ నాయకులు రామకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సీపీఐ(ఎం) నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్స్,రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సంక్షేమ హాస్టల్స్ గురుకుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్



నవతెలంగాణ-సంగారెడ్డి

పెండింగ్‌లో ఉన్న రూ.8,200 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. వరుసగా గురుకులాల్లో ఫుడ్ పాయి జన్ జరుగుతున్నా.. జిల్లా అధికారులు కనీసం గురుక ులాలను కూడా సందర్శించలేదని విమర్శించారు. కలెక్టర్ తక్షణమే స్పందించి అన్ని గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో దాదాపు రూ.8,200 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్, స్కాల ర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు. బకాయిలు విడుదల కాకపోవడంతో అటు విద్యార్థులు, ఇటు కళాశాలల యాజమ ాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు కాలేజీలు నడపలేమని బంద్ కూడా చేసినట్టు గుర్తు చేశారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విద్యరంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు. వాటికి కూడా కిరాయి చెల్లించ కపోవడంతో భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన దుస్థితి నెలకొన్నదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా రన్నా రు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి.. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమ ంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు, అర్జున్ , హరీష్, శ్రీను, నాయకులు , నవీన్, కుమార్,రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.6 కోట్లతో మున్సిపల్ భవన నిర్మాణం

పనులు ప్రారంభం..

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ శివశంకర్



నవతెలంగాణ-జోగిపేట

రూ.6 కోట్ల నిధులతో నూతనంగా మున్సిపల్ భవన నిర్మాణ పనులు చేపడుతున్నామని అందోల్ జోగిపేట 1వ వార్డు కౌన్సిలర్ డాకూరి శివశంకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పురాతన తహసీల్దార్ నివాస గృహాన్ని జెసిబి సహా యంతో కూల్చివేసి నూతన భవనానికి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో అందోల్ జోగిపేట మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించిందన్నారు. పనులకు సంబంధించి గతంలో మంత్రితో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిం చామన్నారు. ఈ నిధులతో మోడల్ మున్సిపల్ భవన నిర్మా ణం చేపట్టనున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, నాయకులు మోసిం, పిట్ల లక్ష్మణ్, నాగరాజు (చిన్న) జశ్వంత్, ఉలవల వెంకటేశం, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహే ందర్, మున్సిపల్ సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

గీతంలో న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్‌పై వర్క్‌షాప్

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఫార్మాస్యూటికల్, బయోమెడికల్ అప్లికేషన్స్ కోసం చిన్న మాలిక్యూల్స్ యొక్క న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్ (ఎంఎన్ఆర్)'పై మూడ్రో జుల వర్క్‌షాపును డిసెంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మూర్తి పేరిట గీతంలో నెలకొల్పిన అధునాతన అనలిటికల్ ఇన్ స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీపై బహుళ విభాగ పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఈ కార్యశాలలో పాల్గొనేవారికి ఎన్ఎంఆర్ స్పెక్ట్రో స్కోపీలో అవసరమైన జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ముఖ్యంగా చిన్న అణువులు, యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీ ఐలు), మలినాలు, శరీర ద్రవాలలోని బయోమార్కర్ల నిర్మాణ ాత్మక లక్షణాలపై దృష్టి సారిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక విద్యా-పరిశోధనా సంస్థల నుంచి ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొని తమ అనుభవం, నైపుణ్యాలను సదస్యులకు వివరించనున్నారు. లక్నోలోని బయోమెడికల్ పరిశోధనా కేంద్రం ప్రొఫెసర్ నీరజ్ సిన్హా, ప్రొఫెసర్ దినేష్ కుమార్, హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన డాక్టర్ ఏవీఎస్ శర్మ, డాక్టర్ జి.జితేందర్ రెడ్డి, నైపర్ ప్రొఫెసర్ రాజేష్ సొంటి తదితరులు ముఖ్య వక్తలుగా పాల్గొన నున్నారు. దీనిని యు వ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పరిశోధక విద్యార్థుల కోసం రూపొందించారు.ఈ కార్యశాలలో పాల్గొనేవారు అత్యా ధునిక 500 మెగాహెర్ట్జ్ ఎన్ఎంఆర్ స్పెక్ట్రోమీటర్‌తో శిక్షణ, స్పెక్ట్రల్ ప్రాసెసింగ్ లో విలువైన అనుభవాన్ని పొందేందుకు అవకాశం ఉంటుంది. పరిమిత సంఖ్యలో (కేవలం 30 మం దికి) మాత్రమే ఈ కార్యశాలలో పాల్గొనే అవకాశం కల్పి స్తు న్నారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే, వారు చేప ట్టిన పరిశోధన ఆధారంగా, ఎంపిక చేసిన వారిని అను తిం చనున్నారు.ఇతర వివరాల కోసం 7259885177, 9951 286720ను సంప్రదించాలని, లేదా salla2@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లు కూల్చివేత

అక్రమ నిర్మాణాలు నిర్మించొద్దంటున్న అధికారులు...

ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 2 లో కూల్చివేత

నవ తెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని చండూర్ గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 2 అసైన్డ్ భూమిలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న బర్ల షెడ్లను శుక్రవారం అధికారులు కూల్చివేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బర్ల షెడ్లకు పంచాయతీ సెక్రెటరీ జితేందర్ నోటీసులు జారీ చేశారు. ఈ విషయం తెలిసి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వైదేహి, ఇన్చార్జి ఎస్సై మిస్బావోద్దీన్, రెవెన్యూ సిబ్బంది అక్కడికి వెళ్లి బర్ల షెడ్లను కూల్చివేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. ప్రభుత్వ భూములలో పట్టాలు కలిగిన వారు మాత్రమే నిర్మించుకోవాలని ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వైదేహి, ఏ ఎస్సై మిస్బావుద్దీన్, పంచాయతీ కార్యదర్శి జితేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు..

ఫోర్జరీ కేసులో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అరెస్టు



నవతెలంగాణ-జోగిపేట

తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమిని కాజేసేందుకు ప్రయత్నించిన జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి.నాగభూషణంను అరెస్టు చేసి రిమాం డ్‌కు పంపినట్టు జోగిపేట ఎస్సై పాండు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కేసుకు సంబంధించిన వివరాలు ఆయన వివరించారు. జోగిపేట శివారులో నాగభూషణం సోదరుడు డిబి. రాములు పేరు మీద సర్వే నెంబర్ 218లో 2.11 ఎకరాల భూమి ఉంది. దాని పక్కనే సర్వే నంబర్ 217లో 2.11 భూమి ఉండడంతో దానిని కాజేసేందుకు ప్రయత్నం చేసినట్టు ఎస్ఐ తెలిపారు. నాగభూషణం సోదరుడు రాములు 15-09-2023న మరణించగా.. అతని పేరు మీదనే 1-04-2024లో ధరణి పోర్టల్‌లో పాస్‌బుక్ కరప్షన్ పెట్టారు. ధరణిలో పెట్టుకున్న దరఖాస్తును అప్పటి ఇన్చార్జి తహసిల్దార్‌గా ఉన్న మధుకర్‌రెడ్డి పరిశీలించి.. అందులో పెట్టిన నెంబర్‌కు ఫోన్ చేయగా నాగభూషణం రెస్పాండ్ అయ్యారు. అధికారులు దానికి సంబంధించి పట్టా ధ్రువపత్రం సబ్మిట్ చేయాలని కోరగా.. తప్పుడు రైత్వారి పట్టా ధ్రువపత్రంను నాగభూషణం తయారు చేశాడు. పట్టా పైన సంతకం కోసం గెజిటెడ్, స్టాంపును కూడా నకిలీ తయారు చేశారు. రాములు మరణ ధ్రువ పత్రంపై శ్రీకాంత్ అనే లెక్చరర్ గెజిటెడ్ చేసిన సంతకం, స్టాంపు ఉండగా.. దానినే ఫోన్లో క్రాప్ చేసి అదే సంతకం, స్టాంపు కలర్ ప్రింట్ చేసి రైత్వారి పట్టా ధ్రువపత్రంపై కాపీ చేశారు. అదే నిజ మైన రైత్వారి పట్టా ధ్రువపత్రంగా అధికారులకు సబ్మిట్ చేశా రు. అధికారులు పరిశీలించి అది నిజమైన రైత్వారి పట్టా ధ్రువపత్రం కాదని విచారణ చేసి నిర్ధారించుకొని సెప్టెంబర్ 27న జోగిపేట పోలీస్ స్టేషన్‌లో ఇన్చార్జి తహసిల్దార్ మధు కర్‌రెడ్డి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం జోగిపేటలో నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టుకు రిమాండ్‌కు పంపినట్టు ఎస్ఐ చెప్పారు.

అదానిని అరెస్టు చేస్తేనే ఆర్థిక ఉగ్రరూపాల కట్టడి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

రూ.15వేల కోట్ల మేర అవినీతి కేసులో కూరుకు పోయిన అదానిని అరెస్టు చేస్తేనే ఆర్థిక ఉగ్రరూపాలను కట్టడి చేసినట్టు అవుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లంచాల కేసులో అదానిని అరెస్టు చేయకుండా ప్రధాని మోడీ.. బీజేపీ ప్రభుత్వం అదానికి వత్తాసు పలుకుతు న్నదన్నారు. భారతదేశంలో ఇప్పటికే విద్యు త్, విమా నాశ్రయాలు, నౌకాయనం, బొగ్గు, ఖనిజ సంపద వంటి ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం అదానికి అప్ప నంగా కట్టబెట్టారని ఆరోపించారు. ప్రధాని మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదాని సంస్థలకు సిమెంటు, స్టీలు ఇతర రవాణా, విదేశీ ఎగుమతులకు పూర్తి రాయితీలు కల్పించి లాభాలు వచ్చే విధంగా చూశారన్నారు. ప్రపంచ ంలోనే అత్యంత సంపన్నుల్లో 25వ వ్యక్తిగా అదాని ఎదగడానికి కారకుడు ప్రధాని మోడీ అని విమర్శించారు. అమెరి కాలో అదానిపై కేసు నమోదు కావటం రూ.1500 కోట్ల లంచాలను అధికారులకు ఇచ్చినట్లు సాక్షాలు ఉన్నం దున అదానిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, సాయిలు ముదిరాజ్, అక్షిత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యామతాబాద్ నిమ్జ్ రైతులకు ఊరట

భూసేకరణ ఆపాలని హైకోర్టు తీర్పు



నవతెలంగాణ-న్యాల్‌కల్

నిమ్జ్ ప్రాజెక్ట్ భూసేకరణ ఆపాలంటూ కొన్నేండ్లుగా పోరాడుతున్న న్యామతాబాద్ గ్రామ రైతులకు ఎట్టకేలకు ఉపశమనం కలిగింది. న్యామతాబాద్ గ్రామానికి సంబంధించి నిమ్జ్ భూసేకరణ చట్ట విరుద్ధంగా ఉన్నదని.. వెంటనే భూసేకరణ ఆపాలని హైకోర్టు తీర్పునిచ్చింది. దాంతో బాధిత రైతులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవాకం సమావేశమయ్యారు. సంతోషం వ్యక్తం చేస్తూ.. స్వీట్లు తినిపించు కున్నారు. అనంతరం న్యామతబాద్ గ్రామ నిమ్జ్ బాధితుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చట్ట విరుద్ధంగా ఇచ్చిన నోటిఫికేషన్‌పై న్యామతాబాద్ గ్రామానికి చెందిన నిమ్జ్ రైతులం హైకోర్టులో పిటిషన్ వేశామన్నారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. భూసేకరణ చట్టవిరుద్ధంగా ఉన్నదని.. వెంటనే న్యామతాబాద్‌లో నిమ్జ్ భూ సేకరణను తొలగింపు చేస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. పంట సాగు చేసే భూములు తీసుకోవద్దని సూచించిందన్నారు. కోర్టు ఇచ్చిన తీర్పు సంతోషకరంగా ఉన్నదన్నారు. నిమ్జ్ రైతులెవరూ అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. రైతులందరం కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు న్యామతాబాద్ శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, రాం రెడ్డి, రాజ్ కుమార్, నర్సింలు, వీరన్న, మక్బుల్ మియా, పలు గ్రామాల వారు ఉన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచి ఇవ్వాలి



నవతెలంగాణ-కొండాపూర్

వికలాంగులకు రూ.6వేల పెన్షన్ ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం.. వెంటనే పెంచి ఇవ్వాలని ఎన్పీఆర్డీ మండల అధ్యక్షులు వెంకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని తోగర్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికలాంగుల సమస్యలపై ఈనెల 20 నుంచి వచ్చేనెల 9వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 25న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ.4వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగ నియామ కాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైక ల్యం కలిగిన వికలాంగులకు రూ. 25వేల ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాల న్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. విక లాంగులకు ఉచితబస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పిం చడం లేదని ప్రశ్నించారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎన్పిఆర్డి మండల కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

కొండాపూర్ పీహెచ్‌సీని సందర్శించిన ఎంసిహెచ్ రాష్ట్ర బృందం

నవతెలంగాణ-కొండాపూర్



మండల కేంద్రంలో ఉన్న పీహెచ్‌సీని మదర్ అండ్ చైల్డ్ హెల్త్ రాష్ట్ర ఆరోగ్య శాఖ బృందం శుక్రవారం సందర్శించింది. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, మాతా శిశు సంరక్షణ, ప్రసవాలు, రోగుల పట్ల తగు శ్రద్ధ, చికిత్స, తదితర అంశాల్లో దవాఖాన పనితీరును రాష్ట్ర బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య అధికారి రమామని, సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సర్వే నమోదు చేయాలి

నవతెలంగాణ-ఝరాసంగం



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా పరిషత్ సీఈవో జానకిరామ్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో గతకొన్ని రోజులుగా ఎన్యుమరేటర్లు ఫారాల్లో నమోదు చేసిన డాటాను ఆన్‌లైన్లో పొందుపరిచే ప్రక్రియను ఆయన శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి తప్పులు లేకుండా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను సూచించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, గురుకులంలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో సుధాకర్, ఏపీవో రాజ్ కుమార్, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



14 ఫోన్లు రికవరీ.. బాధితులకు అందజేత

నవతెలంగాణ-సదాశివపేట

పోగొట్టుకున్న, దొంగలించబడిన ఫోన్లను సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా గుర్తించి బాధితులకు సీఐ మహేష్ గౌడ్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పోగొట్టుకున్న ఫోన్లను సీఈఐఆర్ ద్వారా సులభంగా గుర్తించవచ్చున్నారు. పట్టణ పరిధిలో పోగొట్టుకున్న రెండు లక్షల విలువైన 14 ఫోన్ల రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్టు చెప్పారు. సీఈఐఆర్ ద్వారా వెబ్‌సైట్‌లో ఫోనుకు సంబంధించి పూర్తి వివరాలను నమోదు చేస్తే పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించవచ్చు అని తెలిపారు.



నూతన సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఐడీఏ బొల్లారం నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డిని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలో శాంతిభద్రతల స్థాపనకు కృషి చేయాలని సిఐని కోరారు. విధి నిర్వహణలో సంపూర్ణ సహకార అందిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, విట్టల్ చారి, తాహిర్, సుదర్శన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజు నాయక్, రవీందర్ రెడ్డి, యువ నాయకులు బషీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం .

నవతెలంగాణ-న్యాల్‌కల్

18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ భూపాల్ తెలిపారు. శని, ఆదివారాల్లో రెండ్రోజుల పాటు అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. 62 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 నుంచి 5 గంటల వరకు బీఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారని.. యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని పులిమామిడి రాజుకు ఆహ్వానం

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం కందిగాని పాండీ నూతన గృహ ప్రవేశం, సత్యనారా యణ స్వామివ్రతం మరియు ఇతర పూజా కార్యక్రమాలు పాల్గొనాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును శుక్రవారం ఆహ్వానించారు. వచ్చే సోమవారం రోజున ఉదయం 10:00 గంటల సమయంలో ఈ కార్యక్రమం ఉంటుందని.. ముదిరాజ్ బంధువులందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగరాజు, వడియపల్లి జనార్ధన్, వడియపల్లి ప్రభు, నీరుడి వెంకటేష్, యాదయ్య, సత్యనారాయణ, పుష్పమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండలాధ్యక్షులుగా అబ్బాస్ అలీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం మండల కార్యవర్గ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఈ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులుగా బసంతపూర్ అబ్బాస్ అలీ, వైస్ ప్రెసిడెంట్‌గా వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శిగా విఠల్, కోశాధికారిగా సుకుమార్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు ఎంపీడీవో రాజశేఖర్, ఈజీఎస్ సిబ్బంది పూలమాలతో శాలు వాతో సత్కరించారు. నూతన మండల అధ్యక్షులు అబ్బాస్ అలి మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అధ్యక్ష కార్యదర్శులకు ఎన్నికకు సహకరించిన మండలాభివృద్ధి అధికారులకు, ఈజీఎస్ సిబ్బం దికి, ఫీల్డ్ అసిస్టెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏపీఓ రంగారావు, టీఏ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు సంగన్న, రాజు, రేణుక, మార్తా, కృష్ణ, అప్పన్న, ఓనప్ప తదితరులున్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కొండాపూర్



గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలను పరిష్కరించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం సంగారెడ్డి జిల్లా తాలూకా అధ్యక్షులు కొమురయ్య కురుమ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో నగదు బదిలీ రెండు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చినా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా అమలు చేయడంలో విఫలమైందన్నారు. జీవాల నట్టల నివారణా మందులకు రూ.రెండు లక్షలు ఇవ్వాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పశు వైద్యశాలల పని వేళలు ఉదయం 7 గంటల నుంచి ప్రారంభించాలని కోరారు. 50 ఏండ్లు దాటిన గొర్రెల కాపరులకు రూ.5 వేల పింఛన్ అందించి, ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గొర్రెలు మృత్యువాత పడితే.. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.

కేతకిని సందర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

నవతెలంగాణ-ఝరాసంగం



అష్ట తీర్థాలకు నిలయమైన శ్రీ పార్వతీ సమేత కేతకి సంగమేశ్వర ఆలయాన్ని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు శుక్రవారం సందర్శించారు. ముందుగా మంగళ వాయిద్యాల మధ్య ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అమృత గుండంలో పాదాచరణ చేసి గర్భగుడిలోని స్వామి వారికి మహా మంగళహారతి, కుంకుమార్చన అనుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

దత్త జయంతి వాల్ పోస్టర్ల ఆవిష్కరణ..

మండల పరిధిలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలు, పంచామృత విశేష పూజలు నిర్వహించారు. ముందుగా వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆశ్రమం పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వర స్వామి పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం దత్తాత్రేయ జయంతి మహోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన వెంట జిల్లా నాయకులు గోదావరి అంజిరెడ్డి, దేశ్ పాండే,విశ్వనాథం, బి.క్రిష్ణ తదితరులున్నారు.

శ్రీనివాసమూర్తి పంతులకు గౌరవ డాక్టరేట్..



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితులు శ్రీ లలితాంబిక జ్యోతిషాలయం, జ్యోతిష్య వాస్తు నిలయం స్థాపకులు కె.శ్రీనివాసమూర్తి పంతులికి ఢిల్లీలోని వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ వారు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి సంగ్రహాల యంలోని నెహ్రూ ఆడిటోరియంలో ఈనెల 20న ప్రముఖ బాలీవుడ్ నటుడు విందు ధారాసింగ్, మాజీ టిబిటన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య ఏషీ పుష్టాక్, సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ మాజీ సెక్రటరీ జనరల్ రోహిత్ పాండే, బుద్దిష్ట్ మెంబర్ ఆఫ్ మైనార్టీ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రించ్చిన్ మాల, ఎన్ఎండిసి సభ్యురాలు విశాఖ సైలని చేతుల మీదుగా ఈ డాక్టరేట్‌ను అందజేశారు. గత 20ఏండ్లుగా జ్యోతిష్య వాస్తు శాస్త్రాలపై చేస్తున్న పరిశోధనకు గాను మరియు విశేష సేవా కార్యక్రమాలు చేస్తున్న ందుకు గాను ఆయనకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సదాశివపేటకు చెందిన ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు,పట్టణ ప్రముఖులు శ్రీనివాసు మూర్తి పంతులుకు అభినందనలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

- బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



పారిశ్రామికవాడలోని పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రాజయ్య, జాయ్ ఇంటర్నే షనల్ స్కూల్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ సతీష్‌కుమార్ ముఖ్య అతిథిలుగా హాజరై మమత హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మమత ఆసుపత్రి వైద్య సిబ్బంది చంద్రారెడ్డికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామిక వాడలో నివసించే పేద ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీట వేస్తూ మమత ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వైద్య శిబిరం ద్వారా పేదలకు కార్పొరేట్ సేవలు పొందవచ్చు అన్నారు. రోగులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రమణయ్య, పరుశురాం, చక్రపాణి, లక్కన్, ఉద్యనంద్, శేఖర్, తీవారీ, మమత ఆసుపత్రి వైద్య సిబ్బంది, మహిళలు, రోగులు పాల్గొన్నారు.

న్యామతబాద్‌లో పడకేసిన పారిశుధ్యం

- రోడ్లపై పారుతున్న మురికి నీరు..
- అధికారుల పర్యవేక్షణా లోపంతో ప్రజలకు తప్పని తిప్పలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



పల్లెల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షలు చేస్తున్నా.. క్షేత్ర స్థాయిలో మాత్రం అమలు జరగడం లేదు. మండలంలోని న్యామతాబాద్‌లో గ్రామ పంచాయతీనే ఇందుకు నిదర్శనం. గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్లపైనే మురుకు నీరు పారుతుండడంతో.. రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నది. అంతేకాకుండా ఆరోగ్యం కూడా దెబ్బతిం టున్నది. దోమల బెడద అధికమై అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, వీధిదీపాలు, తాగునీటి లాంటి మౌలిక సమస్యలు వెంటాడుతున్నా.. అధికారులు మాత్రం పర్యవేక్షణ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

టీజీవో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీఓ) సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ సమక్షంలో ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. మూడేండ్ల వ్యవధికి గాను ఈ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా పరమేశ్వర్‌రెడ్డి, ఎన్నికల సహాయ అధికారిగా టి.లక్ష్మణ్ వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ డి.వైద్యనాథ్, కార్యదర్శిగా డాక్టర్ ఎస్. సంతోష్ కుమార్, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సి.హెచ్. బలరాం, వైస్ ప్రెసిడెంట్‌గా ఈ.పర్వతాలు, డాక్టర్ జి. జితేందర్‌రెడ్డి, ఎం.శ్రీవాణి, జాయింట్ సెక్రెటరీగా కె. రాజారెడ్డి, ఎండి. నజీర్ పాషా, డాక్టర్ పి. హేమలత, ట్రెజరర్ గా ప్రసాద్ ఏ.వి జీకే, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ కె. శిరీష ,పబ్లిసిటీ సెక్రటరీగా కె.సురేష్, ఆఫీస్ సెక్రటరీగా ఎం. కృష్ణమోహన్, కల్చరల్ సెక్రటరీగా బి.తుకారాం, స్పోర్ట్స్ గేమ్స్ సెక్రటరీగా వైద్య వెంకటేశం, ఈసీ మెంబర్స్‌గా బి. హరికృష్ణ, బి.కళావత్ అంజ్య, డాక్టర్ సి. యామిని, ఎన్. కృష్ణవేణి, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఏ. శ్రీనివాస్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా టి.సాయిబాబా, జిల్లా సుధాకర్, ఎం. జయరాం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ. ప్రవీణ్ చారి, కల్చరల్ సెక్రటరీగా సత్యనారాయణను ఎన్నుకున్నారు.

సీఐని సన్మానించిన కౌన్సిలర్ చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రవీందర్‌రెడ్డిని మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి.. ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక వార్డులో శాంతిభద్రతల స్థాపనకు తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అనంతరం బదిలీపై ఐజీపి కార్యాలయానికి వెళ్లిన సీఐ గంగాధర్.. మున్సిపాల్టీ పరిధిలో శాంతి భద్రతల స్థాపనకు చేసిన కృషిని అభినందించారు. బాధ్యతగా విధులు నిర్వహించడమే కాకుండా మానవీయ కోణంలో స్పందించి అండగా నిలబడ్డారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, బాధితుల పక్షాన నిలబడిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మా రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రమణయ్య, పరుశురాం, చక్రపాణి, పాండు, లక్కన్, శేఖర్, యువజన నాయకులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపల్లిలో కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని పారిశ్రామిక పంచాయతీ గ్రామమైన ఖాజీపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఆర్కే ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ దండే రమాకాంత్ నేతృత్వంలో ఆర్విఎం ఆస్పత్రి వైద్య బృందం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. శిబిరానికి హాజరైన పలువురికి వైద్య బృందం కంటి పరీక్షలు చేపట్టారు. అవసరమైన వారికి ఆపరేషన్ల కోసం సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఆర్కే ఫౌండేషన్ ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన సేవలు

నవతెలంగాణ-జోగిపేట



ప్రభుత్వ దవఖానాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని సంగారెడ్డి జిల్లా డీసీహెచ్ఎస్ సంగారెడ్డి తెలిపారు. జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమర్జెన్సీ వార్డులో ఉన్న పేషెంట్లను వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ డాక్టర్లు ప్రజలకు సేవలను అందించేందుకు అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం కూడా అన్ని వసతులను కల్పిస్తుందన్నారు. ఆసుపత్రులలో ఫార్మసిస్టులు బాధ్యతతో పని చేయాలన్నారు.మందుల కొరత కూడా లేదన్నారు. ఆస్పత్రి పరిసరాలను కలియ తిరిగారు. పరిశుభ్రత పై సంతృప్తిని వ్యక్తం చేశారు. రోగులకు మధ్యాహ్న భోజనాన్ని కూడా నాణ్యతగా ఇవ్వాలని సూచించారు. ఆయనవెంట ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ సౌజన్య, డాక్టర్లుసిద్ధార్థ, నాగలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుపై కళా ప్రదర్శన



నవతెలంగాణ-కంది

తెలంగాణలో ప్రజాపాలన ప్రారంభమై ఏడాది కావస్తుండడంతో సీఎం రేవంత్ రెడ్డి, సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాలతో సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి పర్యవేక్షణలో జరుగుతున్న తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కళాయాత్రలో భాగంగా 'ప్రజా విజయోత్సవాలు' జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కంది మండలంలోని చెర్యాల, చిమ్నాపూర్ తదితర గ్రామాలలో కళా యాత్ర విజయోత్సవ ప్రదర్శన శుక్రవారం పెద్దఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలో ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ 'ఆట-పాట-మాట'ల ద్వారా ప్రజలకు వివరించారు. కళాకారుల పాటలు ప్రజల్ని ఎంతో ఆకట్టు కున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలు అభివృద్ధి పథాన్ని వివరించారు. ఈ కళాయాత్రలో డీఎల్‌పీఓ, వి.అనిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అనతికాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కళాకారుల పట్ల గౌరవంతో ఈ బాధ్యతను అప్పజెప్పిందన్నారు. ఈ కళాయాత్రలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆయిదాల సునీల్, డి.రమేష్, ఎస్. దుర్గేష్, ఎస్.మల్లేష్, పి.సంధ్య, ఈ.వినేష్, బి.నవీన్, జి.శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి మాజీ ఎంపిపి చేర్యాల ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురం డివిజన్లో జరిగే అభివృద్ధి పనులకు కార్పొరేటర్ పుష్ప నాగేష్ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బస్సు రూట్‌లో సుమారు రూ.17 లక్షలతో నూతన ఆక్టోగోనల్ పోల్స్ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించినట్టు తెలిపారు. అలాగే సుమారు కోటి రూపాయలతో బస్సు రూట్‌లో సుందరీకరణలో భాగంగా సీసీరోడ్‌కు నిధులు మంజూరు అయ్యాయని.. త్వరలోనే 10 మీటర్ల విస్తరణతో రోడ్డు పనులు జరగనున్నాయన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్‌లు పక్కకు తొలగించాలని ఎలక్ట్రిసిటీ అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రభు, నాయకులు మాణిక్ గౌడ్, పీటర్, ఐలాపూర్ ఐలేష్, ఎల్పర్తి మల్లేష్, మహమ్మద్ హబీబ్, కావలి నగేష్, శ్రీరాములు, సీఎం మల్లేష్, బైకన్ నవీన్ యాదవ్, బాలయ్య, మోహన్, మహేష్, ఖాజా, శివ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-హత్నూర



మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన సిహెచ్.జ్యోతి తండ్రి నర్సింలుకు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దండు ప్రవీణ్ రావు చేతుల మీదుగా రూ.18,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రి చికిత్స నిమిత్తం చెక్కును అందజేసినట్టు చెప్పారు. ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, చంద్రశేఖర్ రావు, లక్ష్మణ్ చారి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను ఊపేక్షించబోం

నవతెలంగాణ-అమీన్‌పూర్



అక్రమ నిర్మాణాలను ఊపేక్షించబోమని అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ తెలిపారు. అమీన్‌పూర్ మండలంలోని దయారా గ్రామపంచాయతీ సర్వే నంబరు 30లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు శుక్రవారం నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాధ మాట్లాడుతూ.. దయారా గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబరు 30లో కొంతమంది వ్యక్తులు లేఔట్లు చేసి రూములు నిర్మించి విక్రయాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సర్వే నంబరులో ఎవ్వరూ కొనుగోలు చేయొద్దన్నారు. అనవసరంగా అనుమతులు లేని ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులు పడొద్దని సూచించారు.

పొరపాట్లు లేకుండా డాటా ఎంట్రీ నమోదు జరగాలి

* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమగ్ర కుటుంబ సర్వే ఎంట్రీ నమోదులు జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ నమోదును పరిశీలించి సమర్థంగా నిర్వహించాలని తగు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు డాటా ఎంట్రీ విధానాన్ని తప్పనిసరిగా సుదీర్ఘంగా పరిశీలించాలని, ఆపరేటర్లు ఎంట్రీలను ఎలాంటి తప్పిదాలు జరిగినా బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. డాటా ఎంట్రీ అనేది ప్రాధాన్యతను కలిగించే అంశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సింధూ రేణుక, ఎంపీడీవో, రవి ఈశ్వర్ గౌడ్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల ను మండల వ్యవసాయ అధికారి సోమలింగా రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్‌కు గాను రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణ యజమానులకు సూచించామన్నారు. విత్తనాలు తీసుకున్న రైతులకు కచ్చితంగా రసీదు ఇవ్వాలని దుకాణ యజమానులకు ఆదేశించారు. అదేవిధంగా రోజువారి క్రయవిక్రయాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్‌లోని అథ్లెటిక్స్ స్టేడియం గ్రౌండ్‌లో శుక్రవారం ఉదయం10 గంటలకు టెస్ట్ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాల బాలికలకు జిల్లా స్థాయి ఎంపికలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ప్రభు కుమార్ గౌడ్ పాల్గొని జెండా ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించారు. సుమారు మెదక్ జిల్లా నుంచి 200 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన 25 మంది క్రీడాకారులను వచ్చే నెల డిసెంబర్ 1న మంచిర్యాల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారు. రాజేందర్, మెదక్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్వేత, సుజాత, చంటి, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే 90 శాతం పూర్తి

* ఎంపీడీవో స్పెషల్ అధికారి ఉమాదేవి

నవతెలంగాణ-వెల్దుర్తి



రాష్ట్ర ప్రభుత్వం పతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ ఆర్థిక విద్య ఉపాధి సర్వేలు మండలంలో ఎమ్యునరేటర్లు 90 శాతం పూర్తి చేశారని ఎంపీడీవో స్పెషల్ అధికారి ఉమాదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న పనితీరును పరిశీలించారు. తప్పులు లేకుండా కుటుంబ సర్వే నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా శాతం పూర్తి చేయడానికి మరో రెండు మూడు రోజుల సమయం పడుతుందన్నారు. డోర్ లాక్ ఉండడం జాప్యం జరుగుతుందన్నారు. ఈమె వెంట ఎంపీఓ విగ్నేశ్వర్ ఉన్నారు.

డాటా ఎంట్రీని పరిశీలించిన ఆర్డీవో రమాదేవి

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ పట్టణంలో సిద్ధార్థ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగు తున్న డాటా ఎంట్రీ ప్రక్రియను ఆర్డీవో రమాదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుడు లేకుండా ఆన్‌లైన్ ఎంట్రీ నిర్వహించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. డాటా ఎంట్రీ నమోదులలో తప్పులు జరిగితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గీతా మాంబోజిపల్లి విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-మెదక్ టౌన్



జిల్లా స్థాయి అండర్ 8 బాలుర విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గీత స్కూల్‌కు చెందిన శ్రీ వర్ధన్ పటేల్ 300 మీటర్లు, 50 మీటర్లు, ట్రిబుల్ జంప్ మూడు విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె.మాధవి రామాంజనేయులు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని సెక్రటరీ రామాంజనేయులు, అకాడమిక్ ఇన్చార్జిలు సుగుణాకర్, అనిత స్టీఫెన్, వ్యాయామ ఉపాధ్యాయుడు కుమార్ అభినందించారు.

మహిళలకు కోడి పిల్లల పంపిణీ

నవతెలంగాణ-చిన్నశంకరంపేట



మహిళా శక్తిలో భాగంగా ఐకేపీ ద్వారా మహిళలకు కోడి పిల్లలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో సోనాలి కంపెనీకి సంబంధించిన కోడి పిల్లలను శుక్రవారం అందజేశారు. మండలంలోని 20 గ్రామాలకు చెందిన మహిళలకు అందజేశారు. 50 కోడి పిల్లలు ఒక యూనిట్‌గా ఏర్పాటు చేశారు. సంగాయిపల్లి, శాలిపేట, రుద్రారం, జంగారాయి, మిర్జాపల్లి, తదితర మహిళలకు ఐకేపీ ఏపీఎం లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిసి యశోద, అకౌంటెంట్ ధనలక్ష్మి, నాగరాజు, కిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వే నమోదును పరిశీలించిన జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-చిన్నశంకరంపేట



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నమోదును జెడ్పీసీఈవో ఎల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం చివరి రోజు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో నమోదు చేస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వే డాటా నమోదు కార్యక్రమాన్ని జెడ్పీ సీఈవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఎంపీఓ, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి


నవతెలంగాణ-పెద్దశంకరంపేట



పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పెద్ద శంకరంపేట తహసీల్దార్ గ్రేసీ బాయ్ పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బీఎల్ఓలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ నెల 23, 24 తేదీలలో రెండు రోజులపాటు ప్రత్యేక కాంపియన్ ఉన్నందున ప్రతి పోలింగ్ బూత్ కేంద్రం వద్ద సంబంధిత బీఎల్ఓలు , అధికారులు అందుబాటులో ఉంటారని, తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, ఆయా పోలింగ్ కేంద్రాల బీఎల్ఓలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చిన్న శంకరంపేట



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మెదక్ జిల్లాలో శుక్రవారం చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. శాలిపేట గ్రామానికి చెందిన దాసారం వంశీ అతని సోదరుడు నవీన్, అతని సోదరి భాగ్య శాలిపేట నుంచి బైక్‌పై మెదక్ వెళుతుండగా మెదక్ మండలం పిల్లి కొట్టాల వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వంశీ (25) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పక్కింటి వారి పెళ్లి బట్టల కోసం భాగ్య, బస్సు పాస్ కోసం నవీన్‌లను బైక్ పై తీసుకొని మెదక్ బయలుదేరుతుండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ముగ్గురు కూడా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఫిలిప్పియన్‌లో మృతి చెందిన మెడికో విద్యార్థి అంత్యక్రియలు





నవతెలంగాణ-టేక్మాల్ : పుట్టినరోజు వేడుకలు జరగాల్సిన ఆ ఇంటిలోని కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయిన ఆ కుటుంబం విషాదగాథ ఎవరు తీర్చలేనిది. మండల కేంద్రమైన టేక్మాల్ గ్రామనివాసి చింతామృత్ అరుణ దంపతుల ముద్దుల కూతురు స్నిగ్ధ (20) ఉన్నత చదువుల కోసం ఫిలిప్పియన్ దేశం ఎంబీబీ ఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న స్నిగ్ధ పుట్టినరోజు చేసుకుంటున్నాని తల్లితో ఫోన్లో మాట్లాడుతూ చెప్పిందని తల్లి అరుణ రోధించింది. వారం రోజుల క్రితం ఫిలిపియన్‌లో మృతి చెందిన స్నిగ్ధ మృతదేహాన్ని స్వగ్రామమైన టేక్మాల్‌కు శుక్రవారం తీసుకొని వచ్చారు. బంధువులు కుటుంబ సభ్యుల సమక్షంలో కొనసాగిన అంతిమయాత్రలో తల్లి రోధిస్తూ తన పేగు బంధం తెగిపోతుందని రోదించింది.

బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

* నవంబర్ 26న జిల్లా, మండల కేంద్రాలలో నిరసనలు జయప్రదం చేయండి
* సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేశం

నవతెలంగాణ-నర్సాపూర్



కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం అన్నారు. నవంబర్ 26న జిల్లా, మండల కేంద్రాలలో చేపట్టనున్న నిరసనలు జయప్రదం చేయాన్నారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ సంపద పూర్తిగా తాకట్టు పెడుతున్నారని మండిపడారు. జాతీయ సహజ వనరుల, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తెగనమ్ము కొంటుందన్నారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. పార్లమెంట్‌లో మూడు రైతంగ వ్యతిరేక చట్టాలను నిరంకుషంగా అమోదిం చినప్పటికి రైతంగ, కార్మిక, వ్యవసాయ కార్మికుల సమరశీల సుదీర్ఘ ఉద్యమాలతో ఆ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకుందని గుర్తుచేసారు. అయినా 2016లో నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదన్నారు. కార్మికులు అనేక ఉద్యమాలు చేసి సాధించి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వం కుట్ర పనుతుందన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికులందరికి కనీస వేతనాలు రూ.26000 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా, కార్మిక, వ్యవసాయ కార్మికుల కోసం నిర్వహించే దేశ వ్యాప్తంగా నిరసనలలో పెద్ద ఎత్తున్న పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జిల్లా నాయకులు అన్నపూర్ణ, నాయకులు రమేష్, అశోక్, మాధవి, రాజేందర్, వసంత, రుబ్లీ, పుష్ప, నాగరాణి, శూఖుర్ తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరి రైస్ మిల్లు ప్రారంభం

* ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని చిట్కుల్ గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన చాముండేశ్వరి రైస్ మిల్లును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని రైతులకు రైస్ మిల్లుతో ఇబ్బందులు తొలుగుతాయన్నారు. ధాన్యాన్ని సేకరించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిలుముల శేష సాయి రెడ్డి, మండల వైస్ ఎంపీపీ విశ్వంబర స్వామి, మాజీ సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, మండల నాయకులు, మండల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లతో కూడినదే పోలీసు ఉద్యోగం

* జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



సవాళ్లతో కూడినది పోలీస్ ఉద్యోగం అని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. వివిధ కేటగిరిలలో కానిస్టేబుళ్లుగా ఎంపికై శిక్షణ పొంది జిల్లాకు వచ్చిన వారికి ఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరి స్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకం గా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్‌కు జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రజల రక్షణ ప్రధాన బాధ్యతగా ఉండాల న్నారు. అప్పగించిన బాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన బాధ్యత అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమైన విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా అవినీతి ఆరోపణలు లేకుండా ప్రలోభలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ మహేందర్ సాయి దత్త, డీఎస్పీ రంగ నాయ, సుబ్రమణ్యం నాయక్, ఆర్ఐ శైలేందర్ అల్తాఫ్, ఆర్ఎస్ఐలు నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం లభిస్తుంది

* మండల విద్యాధికారి లీలావతి

నవతెలంగాణ-వెల్దుర్తి



విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారిలో శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పొందుతారని మాసాయిపేట మండల విద్యాధికారి లీలావతి అన్నారు. శుక్రవారం మాసాయిపేట మండల కేంద్రంలో హైస్కూల్ ప్రాంగణంలో మెదక్ జిల్లా పాఠశాలల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాల బాలికల సాఫ్ట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ లీలావతి క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఈ ఎంపికలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి సుమారు 45 మంది బాలికలు, 50 మంది బాలురు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 16 మంది బాలికలను, 16 మంది బాలురను, తుది జట్టుకు ఎంపిక చేశారు. ఎంపిక చేసిన జట్టు వచ్చే నెలలో నిజాంబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే 68వ, రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేష్ తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు ధర్మపురి, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ రంగారెడ్డి, హరిరంజన్ శర్మ వివిధ పాఠశాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు కోచ్‌లు పాల్గొన్నారు.

చదువుతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యం

* ఎస్సై రాజేష్

నవతెలంగాణ-టేక్మాల్



చదువుతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై రాజేష్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో మహిళల రక్షణ, వ్యక్తిత్వ వికాసం, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ రాజేష్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుంబిగించా లన్నారు. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢ నమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత, వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం శ్రీలత, సౌమ్య ప్రిన్సిపాల్ సాయిల్, భారతి, పోలీస్ సిబ్బంది, రామకృష్ణారెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

* లోకల్ జాతి కోడిపిల్లలను పంపిణీ చేసిన ఐకేపి ఏపీఎం

నవతెలంగాణ-మనోహరాబాద్



మహిళా సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే మహిళా గ్రూపు మహిళలకు లోకల్ జాతి కోడిపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఐకేపి ఏపీఎం పెంటాగౌడ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయ ఆవరణలో మహిళలకు లోకల్ జాతి కోడిపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరువారాలకు చెంది న లోకల్ జాతి కోడిపిల్లలను అందజేయడం జరుగుతుంద´ని తెలిపారు. ఒక్కో కోడిపిల్ల ఖరీదు రూ.110లు కాగా ఒక్కో కోడిపిల్ల 400 గ్రాములు ఉంటుందని, మనోహరాబాద్ సమాఖ్య ద్వార 680 కోడిపిల్లలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కోడిపిల్లలను పెంచి వాటితో వ్యాపారం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సిబ్బందితో పాటు మహిళలు పాల్గొన్నారు.

అధికారులకు సహకరించాలి

నవతెలంగాణ-టేక్మాల్



సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని మండల అభివృద్ధి అధికారి విటల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాల్వంచ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న గ్రామాన్ని సందర్శించారు. సర్వే నిర్వహిస్తున్న అధికారుల వద్ద నుంచి సమాచారాన్ని సేకరించిపై అధికారులకు పంపించిన అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలో 29 గ్రామపంచాయతీలలో సుమారుగా 90 శాతం సర్వే పూర్తికావచ్చిందని మిగిలిన సర్వేను రెండు రోజుల్లో అధికారులు పూర్తి చేస్తున్నారని చెప్పారు. ప్రజలు అధికారులకు సహకరిస్తూ ఉన్నారన్నారు. మొదట్లో ప్రజలు సర్వేకు మొరాయించినప్పటికిని పథకాల గురించి అధికారులు వివరించడంతో సర్వేకు సహకరిస్తున్నట్లు చెప్పారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు అన్ని ధృవపత్రాలు ప్రజలు వెంటబెట్టుకొని చూపిస్తున్నారని చెప్పారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చిన్న శంకరపేట



మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం 18 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, తహసిల్దార్ మన్నన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సతనారాయణ, కోల్యారి రాజిరెడ్డి, గంగా నరేందర్, పాల్గొన్నారు

ఉద్యాన వన పంటలను వేయాలి

* జిల్లా పట్టు పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ సింగ్

నవతెలంగాణ-టేక్మాల్



ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై టేక్మాల్ రైతు వేదికలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, వ్యవసాయ ఉప సంచాలకులు టెక్నికల్ వినయ్, శంకరంపేట్ అడివిజన్ వ్యవసాయ ఉప సంచాలకులు రాంప్రసాద్, రాష్ట్ర ఆయిల్ పామ్ టెక్నికల్ సలహాదారులు డాక్టర్ రంగనాయకులు, ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ, నర్సాపూర్ ఉద్యాన అధికారి సంతోష్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ పామ్ విస్తరణ అధికారులు, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ వారు టేక్మాల్ మండల రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చుని, ఒక ఎకరా వరి వేసే నీళ్లతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఏ పంటకి లేని విధంగా చట్టం ద్వారా ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారన్నారు. కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని కోరారు. అంతే కాకుండా ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంత్సరాలు తోట నిర్వహణ, అంతర పంటల సాగు కొరకు రాయితీ మొత్తంగా 26, 450 సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడుతుందన్నారు. డాక్టర్ రంగనాయకులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు కూలంకషంగా వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఇప్పటివరకు 1231 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అందులోనుండి ఇప్పటివరకు 233 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టించడం జరిగిందన్నారు. కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి, లాభం పొందాలని కోరారు.

వరి కొయ్యలను రైతులు కాల్చవద్దు

* వ్యవసాయ అధికారి అఖిల్ ఉసెన్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



రైతులు తమ పొలాల్లో మిగిలిన వరి కర్రలను కాల్చవద్దని మండల వ్యవసాయ అధికారి అఖిల్ ఉసెన్ రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వరి కోతలు పూర్తి చేసిన అనంతరం పొలంలో మిగిలిన వరి కొయ్యలను కాల్చ వద్దని రైతులకు సూచించారు. ఖరీఫ్ సీజన్ పంటల వరి కోతలు పూర్తయిన తర్వాత రైతులు వరి కొయ్యలను కాల్చడం చేస్తున్నారన్నారు. అలా చేయడం వల్ల పొలంలోని మిత్ర పురుగులు, సూక్ష్మ పోషకాలు వేడికి తట్టుకోలేక నశించిపోతాయన్నారు. అంతే కాకుండా వాతావరణంలో కాలుష్యం విపరీతంగా పెరిగి వాతావరణంలో మార్పులు సంభవించే ఆస్కారం ఉందన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతారన్నారు. అందువల్ల వరి కొయ్యలను కాల్చే పద్ధతిని రైతులు మానుకొని వరికోయ్యలను కలియ దున్ని దుక్కిలో ఎస్ఎస్పీ ఎకరానికి 50 కిలోల చొప్పున వాడాలన్నారు. మిగిలిన వరి కర్ర మురగడంతో నేల సారవంతం పెరిగి మట్టిలో కర్బన్ శాతం పెరుగతుందని ఎఒ చెప్పారు. రైతులు ఈ పద్ధతిని అవలంభించిన యెడల 5 నుంచి 10 శాతం పంటలో దిగుబడి మెరుగుతుందని తెలిపారు. ఇలాచేయడం వల్ల కాంప్లెక్స్ ఎరువులు 25 శాతం వరకు తగ్గించుకోవచ్చని ఎఒ వివరించారు.

హత్య కేసును చేధించిన పోలీసులు

* నిందితుడి అరెస్టు

నవతెలంగాణ-మనోహరాబాద్



ఈ నెల 16న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి, ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తూప్రాన్ సీఐ రంగ కృష్ణ తెలిపారు. శుక్రవారం మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ పూర్తి వివరాలను వెల్లడించారు. మండలంలోని కాళ్ళకల్ గ్రామానికి చెందిన శ్రీరాం పాండరి అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టారు. కాగా ఇంటి నిర్మాణంను ప్రమోద్ పాశ్వాన్‌కు గుత్తేదారు పనులను అప్పగించినట్టు తెలిపారు. దాంతో ఇంటి నిర్మాణం జరుగుతుండడంతో అందులో పనులు చేయడం కోసం బీహార్ రాష్ట్రానికి చెందిన బిట్టు అతని భార్యను పనిలో పెట్టుకున్నట్టు తెలిపారు. ముగ్గురు అదే ఇంటి వద్ద ఉంటున్నట్టు తెలిపారు. కాగా ప్రమోద్ పాశ్వాన్ బిట్టు భార్య పూజతో అసభ్యంగా ప్రవర్తించడం చేస్తున్నట్టు తెలిపారు. 16న కూడా బిట్టు భార్యతో అసభ్యంగా ప్రవర్తించడంతో బిట్టు నచ్చ చెప్పినట్టు తెలిపారు. అయినప్పటికి ప్రమోద్ పాశ్వాన్ అలాగే చేయడంతో పాటు బిట్టును ఏంచేస్తావంటూ బెదిరించిట్టు తెలిపారు. దాంతో బిట్టుకు కోపం వచ్చి అక్కడే ఉన్న కట్టేతో తలపై నాలుగు సార్లు కొట్టినట్టు తెలిపారు. ప్రమోద్ పాశ్వాన్ చనిపోయినట్టు గుర్తించిన బిట్టు అతని భార్య పిల్లలను తీసుకుని అక్కడి నుంచి పారిపోయినట్టు తెలిపారు. కాగా శుక్రవారం నిందితుడు బిట్టును పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ రంగ కృష్ణ తెలిపారు. కేసును త్వరగా ఛేదించిన మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్‌తో పాటు ఐడి పార్టీ సిబ్బంది గోవర్ధన్, రాథోడ్, శ్రీనివాస్, కృష్ణలను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

స్థానిక సంస్థలకు బీజేపీ శ్రేణులు సన్నద్ధంగా ఉండాలి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బూత్ స్థాయి వరకు బీజేపీ నాయకులు కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని నారాయణఖేడ్ నియోజకవర్గ బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ రవిశంకర్ అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విట్టల్‌తో పాటు పలువురికి క్రియాశీల సభ్యత్వ పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బూత్ స్థాయి వరకు కార్యకర్తలు నాయకులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపరిచిన అభ్యర్థులను గెలిపించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ రజనీకాంత్, మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ , ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ నాయకులు, కృష్ణ సుకుమార్, పాల్గొన్నారు

మల్లన్న సాగర్ నిర్వాసితులకు తీరని అన్యాయం

కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజల సమస్యలు వర్ణణాతీతమని, వీరి సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే వారే లేరనీ కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంభశివ రావు అన్నారు. శుక్రవారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు గజ్వేల్ పట్టణపరిధిలో ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు చేసి ఇండ్లు కేటాయించారన్నారు. కానీ వీరి పరిస్థితులను పట్టించుకునే వారు లేరన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ వీరిని పట్టించుకోవడం లేదనీ, ఇక్కడ వారికి ఇచ్చిన స్థలాలలోనే శవాలను కాల్చుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. డబుల్ బెడ్ రూం అంటే ఎంతో బాగుంటది అనుకున్నాం కానీ, వంటింట్లో ఇద్దరు నిల్చునే పరిస్థితి లేదన్నారు. నివాస యోగ్యం గా లేని ఇండ్లు కట్టారన్నారు. రైతులకు సాగు చేసుకునే అవకాశం లేకుండా పోయిందనీ, వీరు అడ్డమీది కూలీలుగా మారారన్నారు. పరిహారం ఇచ్చే భూములను నాలుగు భాగాలుగా చేసి వారికి అన్యాయం చేసారన్నారు. ప్రజల సమస్యలపై కేసీఆర్ అసెం బ్లీలో మాట్లాడితే ఈ ప్రభుత్వం దృష్టికి వస్తదన్నారు. ఇక్కడి మంత్రులు వీరి పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావాలాన్నారు. ఈ అంశాలను తెలుసుకోవడానికి ఇక్కడికి వచ్చామనీ, వీరి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయానంద రెడ్డి, మంద పవన్, శివలింగు కృష్ణ, కొండకింది యాదయ్య, రాజాం,శేఖర్, నియోజకవర్గ నాయకులు, పాల్గొన్నారు.

29న సిద్దిపేటలో పీడీఎస్‌యూ అర్థ శతాబ్దోత్సవ సభ



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఏర్పడి యాభై ఏండ్లు అవుతున్న సందర్భంగా ఈనెల 29న సిద్దిపేటలో అర్థ శతాబ్దోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్లో కరపత్రము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ సీనియర్ నాయకుడు తిరుపతి రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ జార్జిరెడ్డి స్ఫూర్తితో 50 ఏళ్ల కాలంగా పీడీఎస్‌యూ శాస్త్రీయ విద్య సాధన, కామన్ స్కూల్ కోసం ఉద్యమిస్తుందని అన్నారు. ఎంతోమంది విద్యార్థి ఉద్యమంలో అమరులు అయ్యారని తెలిపారు. అర్థ శతాబ్దోత్సవ సభకు ప్రముఖ కవి నందిని సిదారెడ్డి, సినీ నటుడు అభయ్ నవీన్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ తో పాటు ఉపాధ్యాయులు, మేధావులు, పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రయివేటు పాఠశాలల అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి, పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థి నాయకులు శేఖర్, పులి రాజు, సంఘం నాయకులు గణేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో జరిగే డివిజన్ మహాసభను విజయవంతం చేయండి

- యూఈఈయూ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 24 ఉదయం 10 గంటలకు గజ్వేల్ షాది ఖానాలో నిర్వహించే యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యూఈఈయూ) మహా సభను విజయవంతం చేయాలని గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్ అన్నారు. శుక్రవారం మర్కుక్ సెక్షన్ ఎర్రవల్లి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం యూఈఈయూ అని తెలిపారు. కార్మికుల పక్షాన, కార్మికుల సమస్యలపై పోరాటాల నిర్వహిస్తామన్నారు. ఆదివారం డివిజన్ కమిటీ సమావేశానికి డివిజన్ పరిధిలోని నాయకులందరూ, కార్మికులందరూ సకాలంలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల అధ్యక్షులు కొంతం నర్సింలు, మండల కార్యదర్శి పొట్టోల్ల దాసు, సోషల్ మీడియా ఇంచార్జి నరేష్ యాదవ్ తదితరులున్నారు.

పీజీ కళాశాలలో సౌకర్యాలు ఏర్పాటుకు కృషి చేస్తా

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కాలేజీలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అన్నారు. శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ పీజీ కాలేజ్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కాలేజీలోని ఎంసీఏ, ఎంసీజే గ్రూపుల కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. లేడీస్ హాస్టల్, మెన్స్ హాస్టలను పరిశీలించారు. ఎంసీఏ, ఎంసీజే తరగతులకు అవసరమైన కంప్యూటర్లను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. హాస్టల్లో మెస్ రన్ చేయడానికి అవసరమైన వంట పాత్రలు, ప్లేట్లు, గ్లాసులు సమకూరుస్తానని స్టూడెంట్స్ మేనేజ్మెంట్‌తో మెస్‌లో భోజన సౌకర్యం కోసం ఏర్పాటు కోసం పరిశీలించి చర్యలు చేపట్టాలని కళాశాల ప్రిన్సిపల్ రవినాథ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకి ఈఎల్స్ మంజూరి చేయాలి

- టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల విజేందర్ రెడ్డి, సుంచు నరేందర్



నవతెలంగాణ-సిద్దిపేట

ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకి ఈఎల్స్ మంజూరి చేయాలని టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల విజేందర్ రెడ్డి, సుంచు నరేందర్‌లు జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. శుక్రవారం టీపీటీఎఫ్ఆధ్వర్యంలో డీఈఓ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పార్లమెంట్ ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఈఎల్స్ వెంటనే మంజూరి చేయాలనీ, సామజిక సర్వే డేటా ఎంట్రీ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని, సబ్జెక్టు కొరత ఉన్న ఉన్నత పాఠశాలలకు, అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలనీ, నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కోసం నిర్వహించే పరీక్షలు అక్రమాలకు తావులేకుండా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు శివాజీ, సత్యక్రిష్ణ, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవ కాళజాత



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు కళజాత ప్రచార రథం గ్రామాల్లో వివరిస్తున్నరని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు మెర్సు శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్, ఎర్రవల్లిలో కళాజాత కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సాంస్కృతిక సారథి కళాకారులతో పాటు నాయకులు ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్ ,పంచాయతి కార్యదర్శులు శాంతి, విద్యా వికాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లింగ సత్యనారాయణ, కృష్ణ, కళాకారులు తదితరులున్నారు.

ఉచిత పశువైద్య శిబిరానికి స్పందన



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బత్తులవానిపల్లి గ్రామంలో శుక్రవారం రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ పశువైద్య శిబిరంలో 50 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 40 పశువులకు చుడి పరీక్షలు, 10 పశువులకు కృత్రిమ గర్భాధారణ, 40 దూడలకు నట్టల మందును త్రాగించినట్లు వారు తెలిపారు. పశుసంబంధిత వ్యాధుల పట్ల రైతులు జాగ్రత్త వహించాలని ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యప్రసాద్‌రెడ్డి, టీజీఎల్‌డీసీ ఈవో కరీంనగర్ డాక్టర్ ప్రశాంత్‌రెడ్డి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాంరెడ్డి, గోపాలమిత్రలు సంపత్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన బోదునపు నర్సింలుకు రూ. 18వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పాములపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, జుట్టు సుధాకర్, మ్యాకల శ్రీనివాస్, బోయిని లక్ష్మణ్, పిట్ల రాము, కృష్ణ, స్వామి, తదితరులున్నారు.


జాతీయ స్థాయి క్రికెట్ టీంకు ఎంపికైన ప్రశాంత్



నవతెలంగాణ-గజ్వేల్

జాతీయస్థాయి క్రికెట్ ఇండియాకు సెలెక్ట్ అయి చాలెంజర్ ట్రోఫీ టీం24 ఇండియా-బీ టీంలో ఆడుతున్న గజ్వేల్ బిడ్డా ప్రశాంత్‌ను శుక్రవారం గజ్వేల్‌లోని క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రశాంత్‌కి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. మరింత క్రికెట్లో రాణించి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలో ఆడి గజ్వేల్‌కి మంచి పేరును జాతీయ స్థాయిలో తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ జకీయొద్దీన్ గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు ఉప్పల మే, తలకొక్కుల దుర్గాప్రసాద్, గంగిశెట్టి రవీందర్, శ్యామల మల్లేశం, సర్పంచులు దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

వరి కొయ్యలను కాల్చవద్దని రైతులకు అవగాహన



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని కూరెళ్ళ, పరివేద, శనిగరం గ్రామాలలోని రైతులకు వరికొయ్యలను కాల్చడం వలన కలిగే అనార్థాలపై శుక్రవారం వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరిపంట చేతికందని పిదప రైతులు తమ పొలంలో వరికొయ్యలను కాల్చి యాసంగి పంటకు సిద్ధమవుతున్నారని తద్వారా భూసారం దెబ్బతినడంతో పాటు అవసరమైన సూక్ష్మజీవులు చనిపోయి దిగుబడులపై తీవ్ర ప్రభావం ఏర్పడుతుందన్నారు. వరికొయ్యలను కాల్చడంతో సాగుకు ఉపయోగపడే నైట్రోజన్ పాస్ఫరస్ పొటాషియం వంటి పోషకాలు అవిరైపోవడంతో పాటు భవిష్యత్తు పంటలో దిగుబడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులెవరూ...!

- నిర్మించామంటే..నిర్మించినట్టు అంతర్గత మురికి కాల్వ
- మండల కేంద్రంలో రోడ్డుపై పారుతున్న మురుగు నీరు
- గుత్తేదారుకు అధికారుల వత్తాసంటూ విమర్శలు





నవతెలంగాణ-బెజ్జంకి

రూ.లక్షలు వెచ్చించిన ప్రజాధనం వృథావుతోంది. ప్రజల సౌకర్యాల కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను గుత్తేదారులు కాసుల కక్కుర్తితో నాణ్యత ప్రమాణాల పాటించకుండా లోపాభూయిష్టంగా చేపడుతున్నారు. మండల కేంద్రంలో కొద్ది నెలల క్రితం గుత్తేదారు నిర్మించిన అంతర్గత మురికి కాల్వ నిర్మాణం నాణ్యత ప్రమాణాల విస్మరించాడుడానికి నిలువుటద్దం పడుతోంది. నీరు అంతర్గత మురికి కాల్వ ప్రవహించకుండా రోడ్డుపై పారుతుండడంతో దోమలకు నిలయంగా మారి ప్రజలు రోగాల భారిన పడుతున్నామని బాధ్యులేవరని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాధికారులు అభివృద్ధి పనుల పేరునా ప్రజా ధనాన్ని గుత్తేదారులకు ముట్టజేప్పుతూ రోగాలను మాకు అంటుపెడుతున్నారని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాధికారులు గుత్తేదారులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారని విమర్శిస్తున్నారు. దీంతో అధికారుల తీరు వల్ల ప్రజలు మున్ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారే దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ చూపి రోడ్డుపై పారుతున్న మురికి నీరు సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో అందోళన చేపడుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

నల్లాలకు మోటార్లు బిగిస్తే చర్యలు తప్పవు

- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

నల్లాలకు మోటార్లు బిగిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ప్రజలకు సూచించారు. శుక్రవారం ఉదయం పారిశుద్ధ్య కార్మికుల హాజరుని పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలు సరైన సమయానికి వెళ్లి ఇళ్ల నుంచి చెత్త సేకరణ జరగాలని సిబ్బందికి సూచించారు. 41 వార్డులో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మురికి కాలువలో చెత్త, కాగితాలు, కవర్లు ఉండడం గమనించి వెంటనే చెత్తను తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాల యజమానులకు స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. సాయి మహాదేవ్ హాస్పిటల్ హానికర చెత్తను వేరు చేసి ఇస్తున్నారా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 19 వార్డులో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తూ బాలాజీ థియేటర్ వెనకవైపు గల 400 కేఎల్ వాటర్ ట్యాంక్ యొక్క నిర్వహణ పరిశీలించారు. 17 వార్డులో ఇంటి ముందు కంకర, చెట్ల మొద్దులు ఉండడం గమనించి ఇంటి యజమానులను పిలిచి వెంటనే వాటిని తొలగింప చేయాలన్నారు. కేసీఆర్ నగర్ రెండు పడక గదుల వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఏఈ పృథ్వీని ఆదేశించారు. 202 బ్లాక్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యొక్క ఛాంబర్ మరుమత్తు పనులను పరిశీలించారు. హైదరాబాద్ రోడ్డు వైపున ఉన్నటువంటి ఆర్టీసీ పెట్రోల్ బంక్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వేణుగోపాల్ , అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ప్రజా సమస్యలు పరిష్కారం..

- సీఎంరేవంత్ రెడ్డి చేతుల మీదుగానే ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరిస్తాం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ సింగారంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ పథకాల ప్రచార రథంను ఏఎంసీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సృష్టించిన సమస్యలను అధిగమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగానే ఆర్ అండ్ ఆర్ కాలనీసమస్యలుపరిష్కరిస్తామన్నారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారంతో పాటు మరింత అభివృద్ధి చేయనున్నట్లు స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా వరంగల్, వేములవాడ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు ప్రకటించి పనులు ప్రారంభించారన్నారు. గజ్వేల్‌లో ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు నర్సింహారెడ్డి, వహీద్, యాదయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాముడు గౌడ్, నాయకులు సమీర్, లక్ష్మారెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, జంగం రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతుల పరిస్థితి దారుణం

- బోనస్‌ను బోగస్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రైతుల పరిస్థితి దారుణంగా మారిందని మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్ లో బైరగోని సాయికుమార్ గౌడ్, వనం రాజుయాదవ్ తో కలసి మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు. రైతులు పండించిన అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఆ బోనస్‌ను బోగస్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. కనీసం మద్దతు ధర వచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. రైతులకు సాయం చేయలేని ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒక్కటేనని ఘాటు విమర్శలు చేశారు. ఈ రోజు పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి రైతులకు రూ.6,500 మద్దతు ధర దాటడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, కనీసం మద్దతు ధరకు కూడా పండించలేని పరిస్థితి ఉందన్నారు. కనీసం రూ.500 బోనస్ దేవుడే ఎరుగు, కానీ మద్దతు ధరకు వెయ్యి రూపాయలు రైతు నష్టపోతున్నారు. రైతులకు సాయం చేయడానికి ఎందుకు ఈ ప్రభుత్వానికి ఇబ్బంది..? రైతులను ఆదుకోలేదు, వ్యవసాయ కూలీలను ఆదుకోలేదు, ఏ ఒక్క వర్గాన్నీ ఆదుకోలేదన్నారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఎదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు.

అధిక ఇసుకపై ఆశ..కేసు నమోదు

- అక్రమ ఇసుక లారీని పట్టించిన దేవక్కపల్లి వాసులు
- ఒకే వే బిల్లుపై లారీలో అక్రమ ఇసుక తరలింపు
- డయల్ 100 స్పందించిన పోలీసులు



నవతెలంగాణ-బెజ్జంకి

నిబంధనల ప్రకారం ఇసుక తరలిస్తే గిట్టుబాటవ్వడం లేదనే అత్యాశతో అధికంగా ఇసుక తరలిస్తే ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందనే లారీ యాజమాని ఆశపై దేవక్కపల్లి వాసులు నీళ్లుజల్లారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత రుసుం చెల్లించి జయశంకర్-భూపాలపల్లి జిల్లా నుంచి లారీ యజమాని ఇసుక తరలిస్తున్నాడు. మార్గమద్యలో మరింత ఇసుకను లారీలో ఒకే వే బిల్లుపై తరలించాలనే ఉద్దేశ్యంతో మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామ శివారులో ట్రాక్టర్ల ద్వార ఇసుక తరలించుకుని అధికంగా లోడ్ చేసుకున్నాడు. గమనించిన గ్రామస్తులు రావుల క్రిష్టారెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి డయల్ 100 ద్వార పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు అక్రమ ఇసుక రవాణ లారీని పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన అక్రమ ఇసుక రవాణ లారీని సీఐ శ్రీను ఎస్ఐ క్రిష్టారెడ్డితో కలిసి పర్యవేక్షించి పిర్యాదారుల నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బండ్ల స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో 2024 డిసెంబర్ 1, 2 తేదీల్లో జరుగు సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం గజ్వేల్‌లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ హమాలి కార్మికుల సమావేశానికి హాజరై మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల, పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో కార్మిక వర్గాల సంక్షేమం కోసం పోరాడుతూ అండగా ఉంటున్న ఆ పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ మహాసభలలో జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే విధంగా, మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించి భవిష్యత్ పోరాటాలకు నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. మహాసభలలో కార్మికులు, ప్రజలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లాలో అనేక పోరాటాలను నిర్మించిన ఘనత తమ పార్టీకి ఉందని అన్నారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ నిర్వాసితుల కు న్యాయం జరిగే వరకూ పోరాటం చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఇప్పటికీ మౌలిక సదుపాయాలు పూర్తి ప్యాకేజ్ కోసం సీపీఐ (ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి వెంకటాచారి, హమాలి సంఘం నాయకులు తలారి చంద్రం, బింగి లక్ష్మణ్, సందనమేని మహేష్, సందనమేని కరుణాకర్, ఆవుల కనకయ్య, తలారి క్రిష్ణస్వామి, నాయిని యాదగిరి, సందనమేని బిక్షపతి, కార్మికులు పాల్గొన్నారు.

నిర్వాసితులను చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది

- నిండా ముంచి కేసీఆర్ ఫాంహౌజ్‌లో పడుకుండు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు



నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ నిర్వాసిత గ్రామాల్లో ఎవరిని కదిలించినా కంట కన్నీరు కనబడుతోందని, సర్వం కోల్పోయి అనాథలుగా మారిన వారి బాధలు వర్ణనాతీతమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్ పట్టణ శివారులోని నిర్వాసిత కాలనీ గ్రామాలను ఆయన సందర్శించి ముంపు బాధితులతో కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరు బాధితులు కంట తడిపెడుతూ తమ గోడును వెల్లబోసుకోగా, బాధితులకు సీపీఐ అండగా ఉండి పోరాటం చేస్తుందని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసెంబ్లీలో చర్చించి తన వంతు కృషి చేయనున్నట్లు బాధితులకు భరోసా కల్పించారు. ముఖ్యంగా సర్వం కోల్పోయిన బాధితుల త్యాగాలు కొందరికి భోగాలయ్యాయని విమర్శించారు. 14 గ్రామాల ముంపు బాధితుల కోసం స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ విశ్రాంతి వీడి బయటకు రావాలని సూచించారు. అడ్డా కూలీలుగా మారిన బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తేరగాలని కోరారు. అయితే భూసేకరణ సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కేసీఆర్ కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. అనాథలుగా మారిన నిర్వాసితులను సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఆదుకునేలా దృష్టి పెట్టి ప్రతి ఊరికి ఒక పాఠశాల, స్మశాన వాటిక, తాగునీటి వసతులు, అర్హులందరికీ ప్యాకేజీ కల్పించేలా చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ సీపీఐ ఇన్చార్జి శివలింగు కృష్ణ అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి మంద పవన్, మాజీ కార్యదర్శి దయానంద రెడ్డి, నాయకులు స్వర్గం రాజేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విమర్శలు అర్థరహితం

- బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

తలా తోక లేని కాంగ్రెస్ విమర్శలను ప్రజలు తిప్పి కొడుతున్నారని బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి ఒంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గ సభ్యులకు అవగాహన లేక తలా తోక లేని మాటలు మాట్లాడుతున్నారనివిమర్శించారు.11 నెలల పాలనలో కాంగ్రెస్ తప్పులను ఎత్తిచూపుతున్న కేటీఆర్‌ను అరెస్టు చేస్తారా..? దమ్ముంటే అరెస్టు చేయండి అంటూ సవాలు విసిరారు. మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్కడ భూకబ్జాలు చేశారో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చూపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అసమర్థ పాలన పక్కదారు పట్టించేందుకు కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి క్యాబినెట్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ ఎన్.సి రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల దుర్గాప్రసాద్, అల్వాల బాలేష్, శ్యామల మల్లేశం, తదితరులున్నారు.

జీరో టిల్లేజీ పద్ధతితో అధిక లాభాలు



నవతెలంగాణ-అక్కన్నపేట

జీరో టిల్లేజీ పద్ధతిలో మక్క సాగు చేస్తే రైతులకు అధిక లాభాలు ఉంటాయని ఏఈఓ శ్రీలత అన్నారు. శుక్రవారం రామవరం గ్రామంలో రైతు ఎడబోయిన సిద్ధారెడ్డి జీరో టిల్లేజీ పద్ధతిలో సాగుచేసిన మొక్కజొన్న పంటను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పద్ధతి ద్వారా రైతులు మక్కలు సాగు చేస్తే ఖర్చు ఎంతో ఆదా అవ్వడమే కాకుండా అధిక దిగుబడులు ఉంటాయని అన్నారు. ఈ పద్ధతిలో ముఖ్యంగా వరి కోసిన తర్వాత దుక్కి దున్నకముందే పొలాన్ని నీటితో తడిపి, తాళ్లతో రెండు వైపులా కొయ్యలు పాతి లైన్‌లో మక్క విత్తనాలను వేసుకోవాలన్నారు. దీనివల్ల దున్నుడు ఖర్చు, కూలీల ఖర్చు ఆదా అవ్వడమే కాకుండా , విత్తనాలు కూడా మోతాదులో మాత్రమే అవసరం అవుతాయని తెలియజేశారు. ఈ విధంగా మక్క సాగు చేస్తే అధిక దిగుబడులు రావడమే కాకుండా రైతుకు ఎంతో మేలు కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రవళి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

- లక్ష్మీ ఫౌండేషన్ చైర్మెన్ మర్కంటి కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మత్స్య పరిశ్రమలకు ఉజ్వల భవిష్యత్ ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్యకరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యతన ఘనంగా మత్స్య కారుల దినోత్సవంను మత్సకార సంఘాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని లక్ష్మీ పౌండేషన్ చైర్మెన్ మర్కంటి కనకయ్య ముదిరాజ్ అన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా చేసుకోంటారన్నారు. మత్స్యకారులకు గుర్తింపును అందించడం కోసం, మత్స్య పరిశ్రమలకు ఉజ్వల భవిష్యత్ ఉండాలనే ఆకాంక్షతో గత ప్రభుత్వం అన్ని సదుపాయాలు సమకూర్చారన్నారు. గత ప్రభుత్వం మత్సకారుల అభివృద్ధి కోసం ఉచితంగా చేప పిల్లలు సరఫరా చేసిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి ఏ లోకి చేర్చాల్లన్నది ఎప్పటి నుండో ముదిరాజ్ ల చిరకాల కోరికన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కోరికను నెరవేర్చలని, ముదిరాజ్ ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాత్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప దీక్ష కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈనెల 30న తలపెట్టనున్న ప్రజాసంకల్ప దీక్ష కరపత్రాన్ని మద్దూరు మండల కేంద్రంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన సమితి జేఏసీ మద్దూరు మండల కన్వీనర్ రామడుగు బాలరాజు, ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం చేపట్టిన ప్రజా సంకల్ప దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, మద్దూరు దూల్మిట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మేక మల్లేశం, కోలా సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ అలీ, మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, జేఏసీ కో కన్వీనర్ పాకాల ఇసాక్, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఏకగ్రీవం



-అధ్యక్ష, ప్రధాకార్యదర్సులుగా తలారి కనకయ్య, పిల్లి రాజు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో గురువారం సాయంత్రం టీఎస్ యుటిఎఫ్ చేర్యాల మండల మహాసభ నిర్వహించారు. మహాసభ పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ హాజరై టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తలారి కనకయ్య ఉపాధ్యక్షులుగా కె.ఉమారాణి, బి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పిల్లి రాజు, కోశాధికారిగా బి.సంపత్, కార్యదర్శులుగా పాక చంద్రమౌళి, ఎ.సుధాకర్, జి.రజిత, కె.కనకా రెడ్డి, పర్వీన్ బేగం మోడల్ స్కూల్, ఎస్. పద్మ కేజీబీవీ, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా బల్ల పురుషోత్తం, అకాడమిక్ కమిటీ కన్వీనర్‌గా ఆర్.రవీందర్, క్రీడా కమిటీ కన్వీనర్‌గా జి.శ్రీధర్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసి సంఘం బలోపేతానికి పాటుపడాలని అన్నారు. ఈ మహాసభలో బి.సత్యనారాయణ, కాటం శ్రీనివాస్, టి.నర్సింహులు, రజిత, పుట్ట మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నీలకంఠ సమాజం మహిళా విభాగం అధ్యక్షురాలుగా కడవేర్గు భారతి



నవతెలంగాణ- సిద్దిపేట

సిద్దిపేట నీలకంఠ సమాజ పూజలలో మహిళలను భాగస్వాములను చేయాలని మహిళా కమిటీని వేసినట్లు ఎన్నికల అధికారి కడవేర్గు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విభాగం అధ్యక్షురాలు గా కడవేర్గు భారతి, ప్రధాన కార్యదర్శిగా కాల్వ మాధవి, కోశాధికారిగా వీరబత్తిని సుష్మ, ఉపాధ్యక్షులుగా కాల్వ పద్మ, వీరబత్తిని శ్రీలత, సహాయ కార్యదర్శులుగా అప్పయ్య గారి అనిత, అప్పయ్య గారి మమత, గౌరవ సలహాదారులుగా వీరబత్తిని మంజుల, రాయిని స్వప్నలను మహిళా కార్యవర్గ సభ్యులందరిచే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

-డీసీఓ నాగేశ్వరరావు



నవతెలంగాణ -ములుగు


ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని డీసీఓ నాగేశ్వరరావు అన్నారు. ములుగు మండలంలోని నర్సాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ రిజిస్ట్రార్ రగోతం రెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ రవితో కలిసి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా మిల్లులకు పంపించాలని సూచించారు. ఆయన వెంట పీఏసీఎస్ సీఈవో రమేష్ బాబు, ఏఈఓ నివేదిత, సెంటరి ఇంచార్జ్ అశోక్ ఉన్నారు.

భారీ సత్యసాయి బాబా చిత్రం

-నల్లని ఉలువలతో అద్భుత సాయిబాబా

-99వ జయంతి సందర్భంగా ప్రత్యేక చిత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-గజ్వేల్



శనివారం జరిగే సత్యసాయి బాబా వారి 99వ జయంతిని పురస్కరించుకొని వినూతన ఆలోచనతో నల్లని ఉలువలను ఉపయోగించి 4రోజులు శ్రమించి భారీ సత్యసాయి బాబా చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది సత్యసాయి బాబా చిత్రాన్ని వినూతనంగా చిత్రించి సత్యసాయి మందిరానికి అందిస్తున్నానని తెలిపారు. గత 30 ఏండ్ల నుంచి భగవంతుని చిత్రాలను ఎన్నో రకాలుగా ఎన్నో ఎన్నో చిత్రించానన్నాడు. భగవంతునికి మించిన సేవా మరొకటిలేదన్నారు. భగవంతుని కరుణ కటాక్షాలు ఉంటే ప్రపంచంలో సాధించనిది ఏది లేదన్నారు.

అయ్యప్ప దేవాలయంలో అన్నప్రసాదం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అయ్యప్ప మాల ధరించిన స్వాములకు గజ్వేల్ అయ్యప్ప దేవాలయంలో అన్నదానం నిర్వహించారు. గురువారం గోపి గురుస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన దౌల్తాబాద్ మీటీవి భవ్య భాస్కర్ గౌడ్ డోనేట్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్, గోపి గురుస్వాములు మాట్లాడుతూ శబరిమలైలో వెలసిల్లిన అయ్యప్ప దేవాలయాన్ని తలపించే విధంగా గజ్వేల్ పట్టణ కేంద్రంలో అయ్యప్ప దేవాలయం వెలసిల్లడం ప్రాంత భక్తులకు ఎంతో ప్రీతిపాత్యంగా ఉంటుందన్నారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు ఈ దేవాలయాన్ని దర్శించుకోవడం జరుగుతుందని, ఎంతో పుణ్య భాగ్యమన్నారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములకు కలం పట్టి వార్తలు రాసే చేతితో అన్నపసాద బీక్ష పెట్టడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ ఎర్రం శ్రీనివాస్, వైస్ చైర్మెన్ దుర్గం స్వామి, గౌరవ అధ్యక్షులు మెట్టయ్య, కార్యదర్శి బచ్చు రవి, గురుస్వాములు. మధు గౌడ్. వెంకట్, శేఖర్. కన్న స్వాములు, స్వామి గౌడ్. వర్ధన్, కొత్తపల్లి స్వామి, అయ్యప్ప మాల ధారణ స్వాములు, పాల్గొన్నారు.

మడేలయ్య దేవాలయ ప్రతిష్ట మహోత్సవం



నవతెలంగాణ-చేర్యాల

రజక సంఘం ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో నిర్మించిన మడేలయ్య దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితుడు మరుమాముల రామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో పురోహితుల మంత్రోచ్చారణల మధ్య మడేలయ్య దేవాలయ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో ప్రధాన ఘట్టమైన బోనాల సమర్పణ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు, కుల పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజ్ఞాపూర్‌లో సినిమా ష్యూటింగ్ సందడి

-సిద్దు ప్రొడక్షన్ అద్వర్యంలో ష్యూటింగ్



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో సిద్దు ప్రొడక్షన్ ఆధ్వర్యంలో సినిమా ష్యూటింగ్ నిర్వహించారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్ పార్థీవేశ్వర స్వామి దేవాలయం వద్ద సినిమా యాక్టర్ల సందడి నెలకొంది. ఈ సినిమాకి సిద్దు ప్రొడక్షన్ చిత్ర నిర్మాత ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు నేటి సంతోష్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరో వస్తారని ఏమో చేస్తారని ఆశపడి ఎదురు చూడకుమా అని నేటి సమాజంలో యువత తమ భవిష్యత్తును నిర్ణయించుకుంటుందన్నారు. వివిధ రంగాల్లో ఉపాధి పొందుతూ పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తుందన్నారు. చదువు క్రీడలు ఉపాధి తో పాటు సినిమా రంగంలో నేటి యువత తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. చిన్నచిన్న చిత్రాలను నిర్మిస్తున్నారని వీటి ద్వారా తమలో ఉన్న నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నారన్నారు. ప్రజ్ఞాపూర్ లోని శ్రీ ఉమా పార్థీశ్వర స్వామి దేవాలయంలో కథాచిత్రానికి క్లాప్ కొట్టి ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు నాగరాజు నటీనటులు నజీమ్, నవ్య అగర్వాల్, జగదీష్ ,నర్సింలు ఇతర తారాగణం పాల్గొన్నారు.

వాలీబాల్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట జిల్లా క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ అకాడమీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారిని ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ అకాడమీ ఏర్పాటుకు వసతులను ఆయన పరిశీలించారు. జిల్లాలో 20 మంది బాలురు, 20 మంది బాలికలతో వాలీబాల్ స్పోర్ట్స్ అకాడమీ మంజూరు కాగా 20 మంది బాలికలు, 20 మంది బాలురకు వేరువేరుగా హాస్టల్స్‌తో కూడిన భోజనం, వసతి ఏర్పాటు చేసి వాలీబాల్‌లో ప్రత్యేక కోచ్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాల, బాలికలకు ప్రత్యేక భోజన, వసతి ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే అందుబాటులో ఉన్న భవనాల్లో టాయిలెట్స్ మరమ్మత్తులు చేయించి, అవసరమైన బెడ్స్, త్రాగునీరు, లైటింగ్ తదితర అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసి, నాణ్యమైన శిక్షణ ఇచ్చి జాతీయ క్రీడాకారులుగా తీసిద్దేలా ప్రణాళికలు వేయాలని జిల్లా ఇంచార్జ్ స్పోర్ట్స్ అధికారి జయదేవ్ ఆర్యాను ఆదేశించారు. అనంతరం షటిల్ బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియం, ఫుట్బాల్ స్టేడియం, బాస్కెట్బాల్ కోర్ట్, స్విమ్మింగ్ పూల్, ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్‌లను పరిశీలించి వివిధ క్రీడలకు సంబంధించిన సౌకర్యాలు చాలా బాగా ఉన్నాయని, క్రీడాకారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

- మండల వ్యవసాయ అధికారి నరేష్



నవతెలంగాణ-రాయపోల్

రైతులు ఒకే రకమైన పంటలు పండించే బదులు పంట మార్పిడి చేస్తూ వాణిజ్య పంటలు పండిస్తూ ఉత్పత్తి పెంచుకొని లాభాలు పొందాలని ఆయిల్ పామ్ సాగు అధిక ఆదాయం పొందవచ్చని దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ పంటకు భారీ డిమాండ్ ఉందని రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఆయిల్ పామ్ సాగిపోయే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతంలో ఆయిల్ పామ్ పంటల సాగు తక్కువగా ఉండేదని ప్రస్తుతం ఇక్కడ కూడా పంటను సాగు చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ పంటల ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఆయిల్ పామ్‌లో నీటి యాజమాన్యాన్ని సరైన పద్ధతిలో పాటించడం వలన అధిక దిగుబడులు పొందవచ్చు. పామాయిల్ చెట్లు నాటిన 14 నెలలకు పూత ప్రారంభమవుతుంది. మొక్క 30 నేలలు వయసు వచ్చేవరకు లేత దశలో మగ ఆడ పుష్పాలన తప్పనిసరిగా తొలగించాలి. తద్వారా చెట్టు యొక్క మాను (మొదలు భాగం) బాగా ఊరుతుంది. తద్వారా 36 నెలల వయసులో గెలల బరువు బాగా వస్తుంది. ఎకరానికి నికరంగా ప్రతి ఏడాది 10 టన్నుల పామాయిల్ దిగుబడిని పొందవచ్చు. ఆయిల్ పామ్ తోటలో ఎరువుల యాజమాన్యాన్ని సరైన పద్ధతిలో పాటించడం వలన నాణ్యమైన, బరువైన గెలల దిగుబడి పొందవచ్చు. ఆడ పుష్పాలు అధికంగా వచ్చి దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది. మూడేండ్ల దాటిన తోటలకు చెట్టుకు 2.5 కిలోల యూరియా మరియు 3 కిలోల సూపర్ ఫాస్పేట్ 2 కిలోలా పొటాష్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, ఐకెపి సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీల సీక్రెట్ రాజకీయ ఎజెండా..

- ఈనెల 26న సీపీఐ వందేళ్ళ ఉత్సవాలు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే సాంబశివరావు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సీక్రెట్ ఎజెండాతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని, మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేటలోని ఎడ్ల గురవారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అదానీ సహజ వనరులను స్వాధీనం చేసుకొని లోపాయకారిగా వ్యవహరిస్తున్నారని ఇటువంటి శక్తులను కేంద్ర ప్రభుత్వం వెనుకేసుకు రావడం సరైనది కాదని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఉంటూ దోపిడీకి పాల్పడుతున్న వారిని శిక్షించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితిలో ఉందని ప్రభుత్వం దివాలా తీసిందఅన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు కలిసి రాష్ట్రాన్ని గందరగోళం చేసి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. లగచర్లలో జరిగిన గొడవలను సీపీఐ ఖండిస్తుందని అన్నారు. ఫార్మాసిటీ లాంటి వాటిని జనవాసంలో కాకుండా ఎడారి లాంటి ఖాళీ ప్రదేశాలలో నిర్మించాలని అన్నారు. సీపీఐ పార్టీ రైతులకు గిరిజనులకు అండగా ఉంటుందని అన్నారు. 99 ఏండ్లు పూర్తి చేసుకుని వందో ఏడాదిలోకి అడుగుపెడుతున్న పార్టీ శతాబ్ది ఉత్సవాలను ఈనెల 26వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. వందేళ్ల నుంచి సజీవంగా ఉన్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ వందేండ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. సీపీఐ పార్టీ అధికారానికి దూరంగా ఉన్న ప్రజా పోరాటాలకు ప్రజలకు దగ్గరగా ఉందని గుర్తు చేశారు. జిల్లాలో పార్టీకి పునర్వైభవం తీసుకువచ్చి పార్టీ, ప్రజాసంఘాల బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ నాయకులు లక్ష్మణ్, బన్సీలాల్, శంకర్, అశోక్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్య అధికారుల కరదీపిక ఆవిష్కరణ

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ప్రాంగంలో ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులకు సంబంధించిన కరదీపికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య అధికారుల ద్వారా ఆరోగ్య కార్యక్రమాల సంబంధించిన పూర్తి సమాచారంతోపాటు సలహాలు సూచనలు క్షయ వ్యాధి, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు, సంక్రమిత వ్యాధులు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కీటకాల ద్వారా వచ్చే వ్యాధుల, తల్లి బిడ్డల సంక్షేమ కార్యక్రమాల కరదీపిక ద్వారా తెలియజేయాలని డిఎంహెచ్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఓలు, డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్, డాక్టర్ శ్రీ కళ, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు

- ఆయిల్పామ్ సాగుపపై రైతులకు అవగాహన
- కేంద్రం శాస్త్రవేత్తలు కీటక శాస్త్ర నిపుణులు డా.రవి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగు చేయడం ప్రతి రైతు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్రం శాస్త్రవేత్తలు కీటక శాస్త్ర నిపుణులు డా.రవి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం అక్కారం రైతు వేదికలో అధిక సాంద్రత ప్రత్తి సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం, మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని ఉపయోగాల పై రైతులకు వివరించారు. రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అధిక సాంద్రత పద్దతిలో ప్రత్తి, సబ్సిడీపైన ఆయిల్ పామ్ పంటసాగు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏఓ.రాధిక, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలుడా. విజయ్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్,డా . పల్లవి, అగ్రానమీ శాస్త్రవేత్త,ఏ డీ ఏ.బాబు నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి, కెవికె యంగ్ ప్రొఫెషినల్స్,రాశి విత్తన బృందం, రైతులు, పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-సిద్దిపేట



సీఎం రేవంత్ రెడ్డి పద్మశాలీల, చేనేతల కష్టాలు తీర్చడానికి వేముల వాడలో నూతనంగా యారం డిపోను ప్రారంభించడం సంతోషించేదగ్గ విషయమని కాంగ్రెస్ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్ లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడి నుండో నూలు కొనుగోలు చేసి, బట్ట తయారు చేసి, అమ్ముకోవడం కష్టంగా ఉంటుందని గ్రహించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వేములవాడలో యారం ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర నాయకులు మచ్చ వరలక్ష్మి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మసన రవికుమార్, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భోగ జగదీష్, నర్సింగ్, సత్యసాయి బాబు, నరేందర్, వెంకటేష్, కొంకటి ఆంజనేయులు, కొంగర కర్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీకి పకడ్బందీగా ఏర్పాట్లు..



నవతెలంగాణ-నంగునూరు

కులగణన సర్వే వివరాలను ఆన్ లైన్‌లో డాటా ఎంట్రీ చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తహసీల్దార్ జి.సరిత తెలిపారు. శుక్రవారం నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన అభ్యర్థులకు కులగణన సర్వే వివరాలను ఆన్ లైన్ డాటా ఎంట్రీ చేయడం శిక్షణ సమావేశం నిర్వహించారు. కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన అభ్యర్థులకు ఆన్ లైన్ డాటా ఎంట్రీ చేస్తున్న క్రమంలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. డాటా ఎంట్రీ సమయంలో బంధువుల, స్నేహితుల వివరాలను మార్చి డాటా ఎంట్రీ చేయడం గానీ, సర్వేకు సంబంధించిన ఫారమ్‌ను ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం గానీ చేయకూడదని హెచ్చరించారు. ఇచ్చిన సమయంలో ఎక్కువ డాటా ఎంట్రీ పూర్తి చేయాలని ఎలాంటి ఆత్రుతకు పోవద్దని, ఆత్రుతలో తప్పులకు దారి తీసే చాయిస్‌లు ఎక్కువగా ఉంటాయని, ఎలాంటి చిన్నపాటి పొరపాటుకు కూడా తావిలేకుండా డాటా ఎంట్రీని పూర్తి చేయాలని సూచించారు. డాటా ఎంట్రీ సమయంలో ఏదైనా ఫారంలో పూర్తి వివరాలను నింపని యెడలా, అట్టి వాటిని పక్కన పెట్టి, సంబంధిత ఎన్యూమరేటర్లకు సమాచారం అందించాలని చెప్పారు. కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన అభ్యర్థులు ఎవరైనా ఉంటే డాటా ఎంట్రీ చేసేందుకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ ప్రభాకర్ రావు, ఎంపీఓ సత్యనారాయణ, ఏఎస్ఓ కె.సంతోష్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేద్దాం

- కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ సూచించారు. శుక్రవారం సిద్దపేటరూరల్ మండలం పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తరిమికొట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన అభివృద్ధిని తెలపాలని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం యువకులను నిరుద్యోగులుగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 55 వేల ఉద్యోగాలు నియామక పత్రాన్ని అందజేశారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసింది. మహిళకు ఉచిత బస్సు, 10 లక్షల ఆరోగ్య భీమా వంటి పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎవరికి భయపడనవసరం లేదని మీ ముందు ఉండి అన్ని విధాలుగా భద్రతగా ఉండాలని కార్యకర్తలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ మండల శాఖ నాయకులు గరిపల్లి రాములు, గుర్రం అంజిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొడాలి మల్లారెడ్డి సదాశివరెడ్డి, మహేందర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మనోధైర్యాన్ని పెంపొందిస్తాయి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట

క్రీడలు మనోధైర్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా శుక్రవారం మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివ్యాంగులతో క్యారమ్స్, చెస్, షార్ట్ పుట్ వేసి దివ్యాంగులను ఉత్సాహప రిచారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో జరగబోయే క్రీడల పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా సంక్షేమ అధికారిని శారద మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి ఏటా జిల్లా స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేటగిరి వైజ్ సీనియర్స్, జూనియర్స్ విజేతలు ఎంపిక చేసి జిల్లా స్థాయి లో నిర్వహించబోయే అంతర్జాతీ య దివ్యాంగుల దినోత్సవం రోజు విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఇన్చార్జి జయదేవ్ ఆర్య, 7వ వార్డు కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చి రెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ రంగనాథ్, సౌందర్య, పీఈటీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి



నవతెలంగాణ- రాయపోల్

పేకాట జూదం వంటి చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్, సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం గోవిందాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరాలపై దాడి నిర్వహించి పేకాటరాయలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, దౌల్తాబాద్ పోలీసులు వెళ్లి రైడ్ చేయగా 10 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.17,223 వేల, 14 మోటార్ సైకిళ్ళు, 11 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మరో ఏడుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేకాట ఆడిన వారి వివరాలు దౌల్తాబాద్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కింగర్ల సురేష్(యలహ జహంగీర్), దౌల్తాబాద్ కర్రోళ్ల ప్రభు, చేగుంట దొడ్ల శివకుమార్, దౌల్తాబాద్ గుండెకాయ స్వామి, తూప్రాన్ గంతి శ్రీకాంత్, దౌల్తాబాద్ గజ్వేందర్ శ్రీనివాస్, దౌల్తాబాద్ జక్కుల నవీన్, చందాయి పట గిరిమల్ల నాగరాజు, చందాయిపేట అవుబోతు యాదగిరి, కోనాయిపల్లి పెద్దల దుర్గయ్య లను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. మరికొంతమంది సంఘటన స్థలం నుంచి పారిపోయారు. రాజా గౌడ్, శ్రీకాంత్, మహేష్,రాజు,స్వామి, ఎల్లారెడ్డి, రామా గౌడ్ వీరిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్, దౌల్తాబాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

- పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, శశిధర్ శర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

ఉపాధ్యాయుల సరెండర్ బిల్లులు, మెడికల్ బిల్లులు గత రెండేండ్లుగా పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని పీఆర్‌టీయూ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మలు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా ఖజానా అధికారి చందు నాయక్‌కి పీఆర్‌టీయూసిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఉపాధ్యాయుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇతర బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం, అధికారులు వాటిని విడుదల చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంగ వెంకట్రామిరెడ్డి, వంటేరు సత్యనారాయణ రెడ్డి, ఎర్ర పార్థసారధి, పుల్లగుర్ల రామచంద్రారెడ్డి, తీగుళ్ల లింగం, లచ్చిరెడ్డి కనకా రెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

యూఈఈయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో జనవరి 4,5 తేది లలో జరుగు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(యూఈఈ యూ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టీజీ ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్రారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటుపల్లి సుధాకర్ లు అన్నారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు అశోక్, నాయకులు కరుణాకర్, రవి, రాజేష్, రాజు, కిషన్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక వర్గీకరణ..రాజ్యాధికారానికి విరుద్ధం

- మాలలు అందరూ ఏకమై హక్కులను కాపాడుకుందాం
- ఎస్సీ వర్గీకరణ చేయడం సరికాదు
- సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి
- తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

సామాజిక న్యాయానికి ఆర్థికపరమైన వర్గీకరణ అంశం రాజ్యాధికారానికి విరుద్ధమని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. శుక్రవారం రాష్ట్రంలోని భద్రాచలం నుంచి ప్రారంభమైన మాల మహానాడు పాదయాత్ర మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామనికీ చేరుకుంది.మిరుదొడ్డి మండలం చేరుకుంది. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండలాల మాల మహానాడు నాయకులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల పట్ల రాజకీయ నాయకులు చిన్నచూపు చూస్తూ రాజకీయంగా ఎదుగకుండా చూస్తున్నారని మండిపడ్డారు. మాల మాదిగలు అందరూ కలిసి ఉండాలని చెబుతూ ఉంటే కొంతమంది స్వార్థ రాజకీయం కోసం ఎస్సీ వర్గీకరణ చేయాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితులంతా ఏకం కావాలని అన్నారు. దళితుల పట్ల చిచ్చు పెడితే ఆధిపత్యం కులస్తులు గెలవచ్చని వారు ఇలాంటి చర్యకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. డిసెంబర్ 1 తేదీన హైదరాబాద్లో జరిగే మాలల సభకు మాల కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు హాజరు కావలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు బట్టి సత్యనారాయణ, వెండి అంజయ్య, రాష్ట్ర పులిబిడ్డ చైర్మెన్ రాకమ్ శ్రీరాములు, జై భీమ్ సైనిక్ గల రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం, రాష్ట్ర సంస్థ చైర్మెన్ ఎల్కా దేవయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి, భీమసేన, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య, మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

-మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

హైదరాబాదులో డిసెంబర్ 1న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో సింహ గర్జన బహిరంగ సభ ఏర్పాటు విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు వెయ్యి కిలోమీటర్ల మాల మహానాడు పాదయాత్ర చేపట్టనున్నట్లు అన్నారు. అలాగే సిద్దిపేటలోని అంబేద్కర్ మాల యువజన సంఘం స్థలంను ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే ఊరుకోమని, రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ స్థలం జోలికి ఎవరు రావద్దని, వెంటనే రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని తెలిపారు. అనంతరం 30వ రోజు పాదయాత్ర ను సిద్దిపేట పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాదయాత్ర కొనసాగింది. ఈ యాత్ర సిద్దిపేట నుండి దుబ్బాక మీదుగా వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి, ఎలుక దేవన్న యాగం శ్రీరాములు, బుట్టి సత్యనారాయణ, సుధాకర్, మేడే అంజయ్య, మాల సదర్ సంఘం అధ్యక్షులు ఎర్ర పురుషోత్తం కార్యదర్శి వెంకటస్వామి, మాల సదర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు



నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులు మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని నిత్యజీవితంలో శాస్త్రీయ విజ్ఞానమే ఉపయోగపడుతుందని రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు నాగరాజు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మూఢనమ్మకాలకు, అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలని వాటి వలన నిజ జీవితంలో ఎన్నో అవరోధాలు ఏర్పడతాయన్నారు. ఎప్పటికైనా శాస్త్రీయ విజ్ఞానమే మానవ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రజలందరికీ శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం జిల్లా స్థాయికి ఎంపికైన శివతేజ, సంపత్, ఇఫ్ఫత్ సుల్తాన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించామన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సింగ్ రావు, మెట్ రాము, హరీశ్, స్వాతి, శ్రీనివాస్, తులసిదాస్, రమ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

- సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని, కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరి కృష్ణ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాన్గల్, లింగంపేట గ్రామాల్లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ఆర్ ముందుకు సాగారని గుర్తు చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ముందు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు 50 లారీల ద్వారా 400 మంది రైతుల నుంచి 15,294 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించి రైస్ మిల్లులకు తరలించామని చెప్పారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దోమల కొమరయ్య, సొసైటీ డైరెక్టర్ శ్రీధర్, సీఈఓ గంగా రెడ్డి, ఉప్పరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

నైతిక సృజనాత్మకత విద్యాభ్యాసం ఎంతో అవసరం



నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులకు సృజనాత్మకత నైతిక విలువలు కలిగిన విద్యాభ్యాసం ఎంతో అవసరమని అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ గడ్డమీది రేఖ స్వామి, ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అఫ్జల్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ లాబరేటరీ, కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు కంప్యూటర్, సైన్స్ లాబరేటరీలతో ఎంతో నైపుణ్యం చేకూరుతుంది. దీంతోపాటు ప్రాక్టికల్స్ చేయడం ద్వారా విద్యార్థుల మేధస్సు పెరుగుతుందని తెలిపారు. అలాగే ప్రయివేటు పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ఇంగ్లీష్ మాధ్యంలో బోధన జరుగుతుందన్నారు. కాబట్టి ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థులను చదివిస్తున్న తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.


పామాయిల్ పంటతో అధిక లాభాలు



నవతెలంగాణ-రాయపోల్

ఆయిల్ పామ్ పంట లు పండించి అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఉద్యానవన శాఖ అధికారి రమేష్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట రైతు వేదికలో ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ యొక్క సాగు విశిష్టత ప్రాముఖ్యత యాజమాన్య పద్ధతులు, ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ వివరాలను రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని మండల వ్యవసాయ అధికారి గాని అలాగే ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులకు గాని ఉద్యాన శాఖ అధికారులకు గానీ వారి దరఖాస్తులను అందించవలసిందిగా కోరడం జరిగిందన్నారు. పామాయిల్ పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండకపో వడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుం దన్నారు. అలాగే ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు, డ్రిప్పు పరికరాలకు, నాలుగు ఏండ్ల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందన్నారు. జైన్ ఇరిగేషన్ డ్రిప్ప్ కంపెనీ వారు ఆయిల్ పామ్ తోటలో ఎరువుల యాజమాన్యాన్ని బిందు సేద్యం ద్వారా ఎలా వాడాలో చూపించడం జరిగిందన్నారు. కాబట్టి రైతులు ఆయిల్ పామ్ పంట సాగుపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్, ఆయిల్ ఫెడ్ క్షేత్ర స్థాయి అధికారి ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని విధాలుగా విఫలమైన కాంగ్రెస్



నవతెలంగాణ-గజ్వేల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం పాలన పూర్తిగా విఫలమైందని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు విమర్శించారు. ఒకటి రెండు ప్రారంభించినా గ్యారంటీ అమలు చేయలేక పోయిందన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో అదే విధంగా కాంగ్రెస్ పాలన ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఇంత వరకు ప్రారంభించాలనే లేదన్నారు. రైతులు 25 శాతం కు పైగా దళారులకు అమ్మేసు కున్నారు. సన్నాలకు 500 బోనస్ ఇస్తానన్న హామీ ఇచ్చి ఇవ్వ లేదన్నారు. డిసెంబర్ 1 నుండి 5 వరకు పెద్ద ఎత్తున ప్రభుత్వ వైఫల్యాలపై ర్యాలీలు నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ఎరుపుల వెంకటరమణ, పూదారి నందన్ గౌడ్, యెల్లు రాంరెడ్డి, బీజేపీ మెదక్ పార్లమెంట్ కోకన్వీనర్ నలగామ శ్రీనివాస్, బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడికియాల రాములు, బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు శివకుమార్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి శశిధర్ రెడ్డి, పాల్గొన్నారు.

భవిష్యత్ రాజకీయాలపై శిక్షణ



నవతెలంగాణ-రాయపోల్

భవిష్యత్ భారత రాజకీయాలపై నాలుగు రోజులపాటు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు పూలే-అంబేడ్కర్ సెంటర్ ఫర్ పిలసాఫికల్ అండ్ ఇంగ్లిష్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సుదర్శన్ బాలబోయిన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కేంద్రంలో డిసెంబర్ 5 నుంచి 8 వ తేదీ వరకు నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి 20 నుంచి 45 ఏండ్ల అన్ని వర్గాల వారు దరఖాస్తులు చేయవచ్చని తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 24 వరకు ఏఎస్‌కేఈఎస్ అను జీమేల్‌కు పంపాలని సూచించారు. ఇందుకు కనీస విద్యార్హత డిగ్రీ ఉండాలని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తలకు, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ ఆర్గనైజేషన్‌లో పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు వెల్లడించారు. కేవలం రూ.150 మాత్రమే చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి నాలుగు రోజులపాటు ఉచిత భోజనం, వసతి కూడా కల్పిస్తారని వెల్లడించారు. ఆసక్తి గల యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డాటా ఎంట్రీ ఉపాధ్యాయులకు అప్పగించొద్దు



నవతెలంగాణ-గజ్వేల్ : కుల గణన సర్వే సమాచారాన్ని డాటాఎంట్రీ ప్రక్రియను ఉపాధ్యాయులకు అప్పజెప్పే ఆలోచనను టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ జిల్లాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత 20 రోజుల నుంచి సర్వే పూర్తి చేయడంలో ఉపాధ్యాయులు ఎంతో శ్రమతో పనిచేస్తూ దాదాపు సర్వే పూర్తి కావడానికి సహకారం అందించామన్నారు. గత 20 రోజుల నుంచి ప్రాథమిక పాఠశాల లు మధ్యాహ్నం వరకే నడవడం వల్ల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం తగ్గిపోతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆలోచన చేసి డాటా ఎంట్రీ ప్రక్రియను ఉపాధ్యాయులకు ఇవ్వాలనే ఆలోచన విరమించుకోవాలన్నారు. ఎందరో నిరుద్యోగులు, బీటెక్ విద్యార్థులు సాంకేతిక నిపుణులకు ఆ ప్రక్రియను అందించి వారికి కొంత పారితోషకాన్ని ఇచ్చినట్లయితే వారు డాటా ఎంట్రీ పూర్తి చేస్తారని చెప్పారు.

24న ఖాజిపల్లి వనదుర్గ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

జిన్నారం-నవతెలంగాణ : జిన్నారం మండల పరిధిలోని కాజిపల్లి గడ్డపోతారం శివారు ప్రాంతంలో గల వనదుర్గ దేవాలయం వద్ద ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు సునీత తెలిపారు. పద్మశాలి సంఘం నేతృతంలో నిర్వహిస్తున్నట్లు ఈ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గండి మైసమ్మ దుండిగల్, గాజులరామారం, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాలకు సంబంధించి ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే దుర్గ భవానికి పూజా కార్యక్రమాలు, వనభోజనాలు, పిల్లలకు గేమ్స్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.